www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

SCAN ME

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | శనివారం 02, ఆగస్టు 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 290 | పేజీలు: 08 | వెల: 5/

## ఎన్నికల అక్రమాలపై అణుబాంబు లాంటి ఆధారాలు

- ఈసిపై విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు



న్యూఢిల్లీ,ఆగస్ట్1(వార్త వేదిక సూర్య): ఎన్నికల సంఘంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం ఓట్లను చోరీ చేస్తోందని ఆయన ఆరోపించారు. ఆ అక్రమాలకు సంబంధించి పూర్తి ఆధారాలున్నాయని అన్నారు. ఈ ఓట్ల చోరీ అక్రమాలను తీవ్రంగా పరిగణిస్తున్నామని.. బిజెపి కోసం ఇసి ఓట్లను చోరీ చేస్తోందని మండిపడ్డారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో, లోక్‌సభ ఎన్నికల్లో, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని ధ్వజమెత్తారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో కొత్తగా కోటి ఓట్లు చేర్చారని పేర్కొన్నారు.

మిగతా 2లో..

## కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

- ఆంధ్రాకు మేలు చేసేలా గతంలో నిర్ణయాలు
- తప్పిదాలు సరిదిద్దేలా కాంగ్రెస్ అడుగులు
- పాదయాత్రలో బిఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు



వికారాబాద్,ఆగస్ట్1(ఆర్ఎన్ఎ): బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు- రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు- పెట్టిన వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్. ఇవా(శుక్రవారం) వికారాబాద్ జిల్లా పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా పరిగిలో జనహిత పాదయాత్ర ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో 2014 నుంచి మొన్నటి వరకు గత బీఆర్ఎస్ పాలకులు చేసిన తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని

మిగతా 2లో..



## ఓనమాలు రాని వాళ్లు జర్నలిస్టులుగా చలామణి అవుతున్నారు

- సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది అగ్రభాగం
- అధికారంలో ఉన్నవారిని దించడంలోనూ ముందుంటారు
- దిగజారుతున్న జర్నలిజం విలువలు... సోషల్ మీడియా పేరుతో అరాచకాలు
- జర్నలిస్టు అనే పదానికి అర్థం లేకుండా పోతోంది
- కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు... ఉప్పు లేని వంట రుచి ఉండదు
- "నవ తెలంగాణ" దినపత్రిక 10వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్1(వార్త వేదిక సూర్య): నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పనిచేసే పత్రికా సంస్థలు కొన్ని మాత్రమే ఉంటాయి. అందులో నవ తెలంగాణ పత్రిక ఒకటి. ప్రస్తుతం పత్రికా సంస్థలు తమ విశ్వసనీయతని కోల్పోయే పరిస్థితి తలెత్తుతోంది. స్వాతంత్ర్య పోరాటంలో దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు పత్రికలు ఉపయోగపడ్డాయి. నాటి సాయుధ రైతాంగ పోరా




టంలో, సామాజిక రుగ్మతలపై ప్రజలలో చైతన్యం తీసుకొచ్చేందుకు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికలు ఉపయోగపడ్డాయి. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ.. పాలకులు ఎవరైనా ప్రజల పక్షం నిలుస్తున్న పత్రిక నవ తెలంగాణ. గతంలో తమ భావజాలాన్ని ప్రజలకు వివరించేందుకు కొన్ని రాజకీయ పార్టీలు పత్రికలను నడిపేవి. కానీ ఈ రోజుల్లో రాజకీయ పార్టీల పత్రికలు వింత పోకడతో వ్యవహరిస్తున్నాయి. తమ సంపాదనను కాపాడుకోవడానికి, తప్పులను కప్పి పుచ్చు కునేందుకు కొన్ని రాజకీయ పత్రికలు పని చేస్తున్నాయి. దీంతో జర్నలిస్టు అనే పదానికి అర్థం లేకుండా పోతోంది.

జర్నలిజం ముసుగులో ఉన్న కొన్ని రాజకీయ పార్టీల పత్రికల తీరును ప్రజలు నిశితంగా గమనించాలి. జర్నలిజంలో ఓనమాలు తెలియనివారు కొంతమంది జర్నలిస్టు ముసుగు వేసుకుని సోషల్ మీడియా పేరుతో తిరుగుతున్నారు.. నిజమైన జర్నలిస్టులు సెమినార్లు నిర్వహించి, జర్నలిస్ట్

మిగతా 2లో..

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

- 07న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ
- నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ
- సెప్టెంబర్ 9న ఎన్నిక...అదేరోజు ఫలితం ప్రకటన



న్యూఢిల్లీ,ఆగస్ట్1(వార్త వేదిక సూర్య): జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ ప్రక్రియ అనివార్యమైంది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే

మిగతా 2లో..



## సీఎం రేవంత్ చేతికి కాళేశ్వరం రిపోర్ట్

- సీఎంకు అందచేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి


హైదరాబాద్,ఆగస్ట్1(వార్త వేదిక సూర్య): తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కి కాళేశ్వరం కమిషన్ నివేదిక అందింది. శుక్రవారం దీనిని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. సంబంధిత నివేదికను గురువారం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి

మిగతా 2లో..

## సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

- బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా
- ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో
- నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి
- కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు రాసారు
- లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,ఆగస్ట్1 (వార్త వేదిక సూర్య): సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలం



గాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుతలేదా అంటున్నాడు. అధికారం ఉంది

మిగతా 2లో..

## గొర్రెల పథకంలో వెయ్యికోట్లకుపైగా అక్రమాలు



- దర్యాప్తులో గుర్తించిన ఇడి అధికారులు

హైదరాబాద్,ఆగస్ట్1(వార్త వేదిక సూర్య): తెలంగాణలో సంచలనం సృష్టించిన గొర్రెల పంపిణీ పథకంలో రూ.వెయ్యి కోట్లకుపైనే అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది. గొర్రెల పెంపకం,

మిగతా 2లో..



## యాదాద్రి పవర్ ప్లాంట్ జనవరిలో జాతికి అంకితం

- 4 వేల మెగావాట్ల విద్యుత్ అవసరాలు తీర్చే మంచి కార్యక్రమం
- ఇప్పటికి 16 వందల మెగావాట్లు జాతికి అంకితం చేశాం
- పవర్ ప్లాంట్ ప్రాంత ప్రజలకు ఉచితంగా విద్య, వైద్య సదుపాయం
- ఆగస్టు 15లోగా యాదాద్రి, పులిచింతల భూ నిర్వాసితులకు ఉద్యోగాలు, R&R ప్యాకేజీ
- యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో మొదటి యూనిట్ జాతికి అంకితం, ఉద్యోగుల టౌన్షిప్ పనులకు శంకుస్థాపన, అధికారులతో సమీక్ష అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

నల్లగొండ, ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య): యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లోని స్టేజ్ 1లోని 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన ఒకటవ యూనిట్‌ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ,ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్క మల్లు జాతికి అంకితం చేసారు. 970 కోట్ల రూపాయల వ్యయంతో వైటీపీఎస్ లో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి బట్టి

మిగతా 2లో..

## రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

- ఎవరిమెప్పుకోసం ఈ విపరీత వ్యాఖ్యలు
- రాహుల్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

న్యూఢిల్లీ,ఆగస్ట్1(వార్త వేదిక సూర్య): రాహుల్ భారత్ వ్యతిరేక భాషను ఉపయోగించి ఎన్నికల సంస్థను కించపరిచారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. దేశ ఆర్థిక స్థితిని 'డెడ్ ఎకానమీ'గా అభివర్ణించడాన్ని ప్రతిపక్ష సభ్యులే వ్యతిరేకిస్తున్నారన్నారు. ఆయన ఎవరి మెప్పు కోసం ఇలాంటి విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారో



మిగతా 2లో..

## గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

- ఈ పర్యటన ఐకమత్యాన్ని చాటిందన్న ప్రధాని

న్యూఢిల్లీ,ఆగస్ట్1(వార్త వేదిక సూర్య): జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇటీవల గుజరాత్‌లో టూర్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా.. సబర్మతి రివర్‌ఫ్రంట్‌తో పాటు స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ సందర్శించారు. అక్కడ దిగిన ఫోటోలను తన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ ఫోటోలపై ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. సబర్మతి, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వద్ద జమ్మూకశ్మీర్ సీఎం టూర్ చేయడం సంతోషకరమని ప్రధాని అన్నారు. అబ్దుల్లా పర్యటన ఐకమత్యాన్ని చాటుతుందన్నారు. భారతీయులు ఇతర ప్రాంతాల్లో టూర్ చేసేందుకు ఈ ఘటన ఇన్స్పిరేషన్‌గా నిలుస్తుందన్నారు. జమ్మూకశ్మీర్‌కు పర్యా



టకం కీలకమైంది. ఇటీవల పెహల్గామ్ దాడితో ఆ రాష్ట్ర ఆదాయం తగ్గింది. ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశంతో సీఎం అబ్దుల్లా.. పర్యాటకుల్ని ఆకర్షించేందుకు గుజరాత్

మిగతా 2లో..

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

(మొదటి పేజీ తరువాయి)

టూర్ చేపట్టారు. ప్రధాని మోదీ తన ఫోటోలపై రియాక్ట్ కావడంతో.. సీఎం ఒమర్ అబ్దుల్లా దానికి కౌంటర్ పోస్టు చేశారు. ట్రావెల్ చేయడం వల్ల మన హద్దులు, మనసులు విస్తరిస్తాయి ప్రధాని గారు అంటూ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో టూరిజం కీలకమైందని, లక్షల మందికి ఆదాయం అదే అన్నారు. అందుకే మా రాష్ట్రానికి వచ్చేలా భారతీయ పర్యాటకుల్ని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఓ టూరిజం ఈవెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం అబ్దుల్లా .. సబర్మతి రివర్ ఫ్రంట్ వద్ద మార్నింగ్ రన్ చేశారు. చాలా అందమైన ప్రదేశంలో వాకింగ్ చేసినట్లు అబ్దుల్లా పేర్కొన్నారు. అటల్ ఫుట్ బ్రిడ్జ్ మీద కూడా రన్ చేసినట్లు ఆయన చెప్పారు. తన పర్యటన సందర్భంగా గుజరాతీ టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ పరిశ్రమ వాటాదారులతో ఆయన చర్చించారు. వారిలో విశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేశారు.

## ఎన్నికల అక్రమాలపై అణుబాంబు లాంటి ఆధారాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇసి అక్రమాలపై ఆరు నెలలపాటు దర్యాప్తు చేశామన్నారు. అణుబాంబు లాంటి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని.. ఆ అణుబాంబు పేలితే ఎన్నికల సంఘమే ఉండదని హెచ్చరించారు. ఇసిలో అక్రమాలకు పాల్పడిన ఏ స్థాయి అధికారినైనా, ఒకవేళ రిటైరైనా వదిలి పెట్టామని స్పష్టం చేశారు.ం

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది.

ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## సీఎం రేవంత్ చేతికి కాళేశ్వరం రిపోర్ట్

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ బొజ్జాకు ఆయన అందజేశారు. శుక్రవారం ఆ నివేదిక సీఎంకు చేరింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై వీరంతా చర్చించారు. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అన్ని రకాల వైఫల్యాలు జరిగాయని, దీనికి కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పలువురు కారణమని నివేదికలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసినట్లు తెలిసింది. వ్యవస్థలు కాకుండా వ్యక్తుల ఇష్టాల ప్రకారం పనులు జరిగాయని, ఉన్నత స్థాయిలో వచ్చిన ఒత్తిడులకు లొంగి నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకొన్నారని, ఆర్థిక అవకతవకలు జరిగాయని... ఇలా పలు అంశాలను కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ పేర్కొన్నట్లు సమాచారం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి డీపీఆర్ తయారీ మొదలుకొని మేడిగడ్డ బ్యారేజీ కుంగడం... అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీల వరకు ఎప్పుడు ఏం జరిగింది... రికార్డుల ఆధారంగా ఎక్కడ ఎవరు బాధ్యులన్నది వివరంగా నివేదికలో తెలియజేసినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.

## గొర్రెల పథకంలో వెయ్యికోట్లకుపైగా అక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి పథకం అమలులో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. ఈ మేరకు అవినీతిపై దృష్టి సారించారు. డబ్బు భారీగా చేతులు మారిన కారణంగా ఇడిరంగంలోకి దిగింది. గత ప్రభుత్వంలోని పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఓఎస్డీగా ఉన్న జి. కల్యాణ్ కుమార్, ఇతర లబ్ధిదారులు, మధ్యవర్తుల నివాసాల్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనేక ఆధారాలు సేకరించినట్లు- ఈడీ అధికారులు ప్రకటించారు. వివిధ ప్రభుత్వ అధికారులకు ముడుపుల రూపంలో అక్రమ చెల్లింపులు జరిగినట్లు- సూచించే పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. 200కుపైగా బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన చెక్‌బుక్‌లు, పాస్‌బుక్‌లు, డెబిట్ కార్డులు, 31 సెల్‌ఫోన్లు, 20 సిమ్‌కార్డులను సీజ్ చేశారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక కూడా గొర్రెల పంపిణీలో కుంభకోణం జరిగినట్లు- గుర్తించింది. మార్చి 2021తో ముగిసిన కాలానికి సంబంధించిన కాగ్ నిర్వహించిన ఆడిట్‌లో పథకం అమలులో అనేక అవకతవకలు జరిగినట్లు- వెల్లడైంది. లబ్ధిదారుల వివరాలను సరిగ్గా నిర్వహించకపోవడం, రవాణా ఇన్వాయిస్ రికార్డులు అసంపూర్ణంగా ఉండటం, నకిలీ వాహన నంబర్లతో కూడిన ఇన్వాయిస్‌కు చెల్లింపులు చేయడం వంటివి గుర్తించారు. చనిపోయినికిలో లేని వ్యక్తుల పేరుతో కూడా గొర్రెల యూనిట్లను కేటాయించినట్లు- తేలింది. మొత్తం తెలంగాణవ్యాప్తంగా రూ.వెయ్యి కోట్లకుపైగా అక్రమాలు జరిగాయని ఈడీ అంచనా వేసింది. ఈ కుంభకోణంలో ఎవరి పాత్ర ఎంత, ఇంకా ఎంతమంది అక్రమాలకు పాల్పడ్డారనే విషయంపై దర్యాప్తు కొనసాగిస్తోంది.

పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఏవరైనా రిటైర్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

# యాదాద్రి పవర్ ప్లాంట్ జనవరిలో జాతికి అంకితం

(మొదటి పేజీ తరువాయి)

విక్రమార్కమల్లు మాట్లాడుతూ, ఈ డిసెంబర్ చివరి నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని అన్ని యూనిట్లను పూర్తిచేసి 2026 జనవరి నుండి పూర్తిస్థాయిలో విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందుకుగాను నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పని చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇదివరకే రూపొందించిన క్యాలెండర్ ను తూ.చా తప్పకుండా పాటించాలన్నారు. శుక్రవారం ఆయన రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లతో కలిసి నల్గొండ జిల్లా, దామరచర్ల మండలం, వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన స్టేజ్ 1 లోని ఒకటవ యూనిట్ జాతికి అంకితం చేశారు. అంతేకాక 970 కోట్ల రూపాయలతో వై టి పి ఎస్ ఆవరణలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే వనమహోత్సవం కింద మొక్కలు నాటారు. అనంతరం వైటిపిఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నిర్దేశించిన సమయంలో గా అన్ని యూనిట్ల ద్వారా విద్యుత్ అందించేందుకు వైటిపీఎస్ అధికారులు పనులను ప్రాధాన్యత క్రమంలో విభజించుకోవాలన్నారు. సంవత్సర కాలంలోనే స్టేజ్ వన్ లోని రెండు యూనిట్లను పూర్తి చేసి విద్యుత్ అందించడం పట్ల ఆయన వైటీపీఎస్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. డిసెంబర్లో గా అన్ని యూనిట్లను పూర్తి చేసి జనవరి 1 ,2026 నుండి. పూర్తి స్థాయిలో విద్యుత్ అందించేలా సమయాన్ని, అన్ని జాగ్రత్తలు పాటిస్తూ పని చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి ప్రోటోకాల్‌ను పాటించాలని, అంతేకాక యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్లో అన్ని సౌకర్యాలు బాగున్నాయనే విధంగా అభివృద్ధి చేయాలని, అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల ,ఆస్పత్రులు నిర్మించి పరిసర ప్రాంతాల ప్రజలకు మేలు జరిగేలా చూడాలని చెప్పారు. పవర్ ప్లాంట్ ఆవరణలోని డిఏవి పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల ను పవర్ ప్లాంట్ లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా పనికొచ్చే విధంగా ఆసుపత్రి నిర్మాణం, అంబులెన్స్ ఏర్పాటు చేయాలన్నారు. బొగ్గు లారీలు ,బూడిద లారీలతో రోడ్లు దెబ్బతిన్న కారణంగా సిసి రోడ్లను మంజూరు చేయడం జరిగిందని ,యుద్ధ ప్రాతిపదికన సిసి రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేయాలని, ఇందుకు సంబంధించి నష్టపరిహారం, భూసేకరణకు సంబంధించిన పనులు సైతం వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సమయంలోనే విష్ణుపురం డబుల్ రైల్వే లైన్ మంజూరు కావడం జరిగిందని, అయితే ఇప్పటివరకు పనులు పూర్తికాలేదని,త్వరితగతిన పనులు పూర్తి చేయాలని చెప్పారు. 93 కిలోమీటర్ల డబుల్ లైన్ రైల్వే పనులకు సరైన నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి రానందున ఆలస్యం అవుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రహదారుల పూర్తికి 280 కోట్ల రూపాయలు మంజూరు చేయడమే కాక క్లియరెన్స్ ఇచ్చినట్లు తెలిపారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసినప్పటికీ సామాజిక బాధ్యతగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ప్రాజెక్టు నుండి ఎలాంటి సహకారం అందించడం లేదని తెలిపారు.రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సిఎస్ఆర్ కింద నిధులు విడుదల చేశామని, ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత 10 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. వైటిపిఎస్‌లోని అన్ని విభాగాలలో లాగ్ బుక్ ఆన్లైన్లో నమోదు తప్పనిసరిగా చేయాలని, ప్రతి ఉద్యోగి కార్డుతోనే యాక్సెస్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని యూనిట్లలో పాటించే ప్రోటోకాల్‌ను పై చార్ట్‌లు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు ప్రోటోకాల్ అప్డేట్ చేయాలని, పాఠశాల ఆస్పత్రుల ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని యూనిట్లను నిర్దేశించిన ప్రకారం డిసెంబర్లో గా పూర్తి చేసి వచ్చే సంవత్సరం జనవరి ,ఫిబ్రవరి నాటికి అనుకున్న స్థాయిలో విద్యుత్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ హరీష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వైటిపీఎస్ ప్రస్తుత పరిస్థితిని వివరించారు.వైటీ పీఎస్ కు సంబంధించి రెండు యూనిట్లను పూర్తి చేయడం జరిగిందని, స్టేజి 2లో ఉన్న మూడు యూనిట్లు ఇదివరకే నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పూర్తి చేయడం జరుగుతుందని, కంట్రోల్ యూనిట్లు, రైల్వే లైన్, ఇతర పనులపై ఆయన వివరాలు తెలియజేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మీడియా ప్రతినిధుల తో మాట్లాడుతూ వై టి పి ఎస్ లోని యూనిట్ వన్ ద్వారా 800 మెగావాట్ల విద్యుత్తు అందించే యూనిట్ ను జాతికి అంకితం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జనవరి 21 2025 న రెండవ యూనిట్ ను జాతికి అంకితం చేశామని, స్టేజ్ వన్ లోని అన్ని యూనిట్లు పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేస్తుండగా ,స్టేజి 2 కు సంబంధించిన యూనిట్లలో టార్గెట్ ఏర్పాటు చేసుకొని, డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు జనవరి 26 నుండి పూర్తిగా అంకితం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.గత ప్రభుత్వం రెండు సంవత్సరాలు వైటిపిఎస్ కు సంబంధించిన పర్యావరణ అనుమతులను క్లియరెన్స్ తీసుకురాక పోవడం వల్ల రెండు సంవత్సరాలు ప్రాజెక్టు పనులు ఆలస్యం అయ్యాయని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక సమయాన్ని



నిర్దేశించుకొని అనుకున్న కార్యాచరణ ప్రకారం సంవత్సరం, నెల, వారానికి చేయాల్సిన పనులపై క్యాలెండర్ ప్రకారం ముందుకు వెళ్లి సంవత్సర కాలంలోని రెండు యూనిట్లు పూర్తి చేయడమే కాక, ఈ డిసెంబర్ నాటికి తక్కిన యూనిట్లు పూర్తి చేసేందుకు ముందుకు వెళుతున్నట్లు తెలిపారు .విద్యుత్ యూనిట్ పనులు ఆలస్యం కావడం వల్ల ప్రజలపై పడే భారాన్ని తగ్గించాలని క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. విద్యుత్ ఉత్పదనతో పాటు, వైటిపిఎస్ లో అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల ఏర్పాటు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రి, అంబులెన్స్ సేవలు ఏర్పాటు చేస్తున్నామని, సిబ్బందికి క్వార్టర్స్ కట్టిస్తున్నామని, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. రహదారులు దెబ్బ తినకుండా సిసి రోడ్డు పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. భూములు కోల్పోయిన వారికి గత ప్రభుత్వం పరిహారాన్ని గాలికి వదిలేస్తే తాము ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి ఉద్యోగాలు, పునరావాస కల్పన చేస్తున్నమని, పులిచింతల కింద చిట్యాల మండలంలో నష్టపోయిన రైతులకు కూడా ఉద్యోగాలు ,పరిహారం అందజేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,రాష్ట్ర సీనియర్ అధికారులు,శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ ,నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, హైడల్ డైరెక్టర్ బాలరాజు, కోల్ డైరెక్టర్ నాగయ్య, థర్మల్ డైరెక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి ,జెన్కో సివిల్ డైరెక్టర్ అజయ్, జెన్కో హెచ్‌ఆర్ డైరెక్టర్ వి. కుమార్ రాజు తోపాటు, వైటీపీఎస్ పర్యవేక్షక ఇంజనీర్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

(మొదటి పేజీ తరువాయి)

కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముంద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా..? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా..? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టుడు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్‌ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు.

నారా లోకేశ్ అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడు.కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి లేదని మాట్లాడుతున్నాడు. ఒకటి కాదు రెండు కాదు 11 అనుమతులు ఉన్నాయి. అన్ని రకాల అనుమతులు సాధించి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది బీఆర్‌ఎస్ ప్రభుత్వం. మీకు అనుమానం ఉంటే ఈ అనుమతుల లేఖలు పంపిస్తాను వెరిఫై చేసుకోండి అని హరీశ్‌రావు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఎప్పుడైనా అడ్డుకున్నామా..? టీడీపీ అడ్డుకోలేదు. తెలుగు ప్రజలంతా ఒక్కటే అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. మీకు తెల్వకపోతే మీ నాన్నను అడగండి.. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకున్నామా..? లేకపోతే ఎన్నిసార్లు అడ్డుకున్నాం అని మీ నాన్నను అడగండి. అన్ని అనుమతులు వచ్చిన తర్వాత 2018లో రద్దు చేయండి, పనులు నిలిపివేయండి అని కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ బాబు ఏడు లేఖలు రాశారు. నిన్ననేమో మేం కాళేశ్వరం వ్యతిరేకించామా..? అని లోకేశ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని

హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'బనకచర్ల కట్టి తీరుతాం అని లోకేష్ మాట్లాడుతున్నారు.. కేంద్రం బలం, రేవంత్ రెడ్డి బలం చూసుకొని లోకేష్ మాట్లాడుతున్నారు.. లోకేష్ అలా మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించ లేదు.. సీఎం, మంత్రులు ఎవరూ కూడా ఖండించలేదు..ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం నోరు మూసుకొని ఉంది.. మేము కడితే ఎవరు ఆపుతారో చూస్తాం అని లోకేష్ అంటుంటే ..బనకచర్ల కట్టట్లేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. బనకచర్ల పై లోకేష్ బరితెగింపు మాటలు మాట్లాడుతున్నారు...సాగునీటి ప్రాజెక్టుల పై లోకేష్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. కృష్ణా నీళ్లను తరలించి నట్టుగా గోదావరి నీళ్లను తరలించుకుపోవాలని చూస్తున్నారు.. బనకచర్ల ప్రాజెక్టు ఎలా అడ్డుకోవాలో మాకు తెలుసు.. మా హక్కులకోసం మేము మాట్లాడుతున్నాం.. మాకు హక్కులకు ఇబ్బంది కలగకుండా చేసుకుంటే మేము మాట్లాడము.. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడు తున్నాం అని మాట్లాడుతున్నారు.. తెలంగాణ ప్రజలకు కడుపు లేదా.. మా నీళ్లు మాకు రావొద్దా.. బతుకు దెరువు కోసం అడిగితే ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడమా.. బాబ్లీ గురించి కొట్లాడిన మీ నాన్న కూడా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి నట్టేనా.. అవసరం అయితే బీఆర్‌ఎస్ పార్టీ సుప్రీం కోర్టు కు వెళుతుంది.. బనకచర్ల ప్రాజెక్టు ఆపే వరకు పోరాడతాము.. మీరు కట్టి తీరుతాం అంటే మేము అడ్డుకొని తీరుతాం.. తెలంగాణ ను అడ్డుకుంటే ఎలా తెచ్చుకున్నామో తెలుసు కదా.. కేంద్రం నీ చేతిలో ఉంది కాబట్టి సీడబ్ల్యూసీ ని ఒప్పిస్తాం అంటున్నావు.. లీగల్ గా కోట్లాడి బనకచర్ల ఆపుతామని హరీష్ రావు స్పష్టం చేశారు.

అసలు నారా లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు.లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరుతాం అనుమతులు తెచ్చి తీరుతాం అని మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరూ మాట్లాడరు ఖండించరు. దీన్ని బట్టి కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని అర్థమవుతుంది. చంద్రబాబు బుల్డోజింగ్ విధానాలకు కాంగ్రెస్ బీజేపీ వంత పాడుతున్నాయి. మీరు సహకరించడం వల్లే లోకేశ్ ధైర్యంగా మాట్లాడుతున్నారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ తన పదవిని కాపాడుకోవడం కోసం.. బీజేపీ తమ పీఠాన్ని ఢిల్లీలో కాపాడుకునేందుకు టీడీపీకి సహకరిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఓనమాలు రాని వాళ్లు జర్నలిస్టులుగా చలామణి అవుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

పదానికి డెఫినేషన్ నిర్వచించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎవడు పడితే వాడు జర్నలిస్ట్ అంటాడు. మీడియా సమావేశం లో ముందు కూర్చొని నమస్తే పెట్టవా అన్నట్టు చూస్తాడు. వేదిక దిగి కొట్టాలనిపిస్తుంది. 'నేను పాత్రికేయ మిత్రులను కోరుతున్నా. జర్నలిజానికి నిర్వచనం ఇవ్వండి. మమ్మల్ని ప్రశ్నించేవారిని సెపరేట్ చేయండి. వాళ్లను మీ పక్కన కూర్చోనీయకండి. వాళ్లను నేరుగా కూర్చోబెట్టండి. మాట్లాడండి. వాళ్లుమేం వేర్వేరన్న భావన ప్రజల్లో కలిగించాల్సిన అవసరం ఉంది. ఈరోజు మీడియా, సోషల్‌మీడియా, డిటిజల్ మీడియా, ప్రింట్ మీడియా..ఎవడుపడితే వాడు.. వాడికి పెన్ను పేపరిస్తే అ ఆలు మొత్తం రాయలేడు. ఏబీసీడీలు కూడా మొత్తం రాయలేడు. వాడు కూడా నేను జర్నలిస్టు అంటున్నాడు. నేను సోషల్‌మీడియా జర్నలిస్టునంటాడు. వాడి పేరు పక్కనే జర్నలిస్టు అని పెట్టుకుంటాడు వేరే ఆయన. వాళ్ల తాత,ముత్తాతలంతా జర్నలిజంలోనే పుట్టి పెరిగినట్లు! పోనీ ఏదైనా జర్నలిజం స్కూల్లో చదివిండా? లేక ఓనమాలు మొత్తమొస్తాయా అనుకుంటే అదీ రాదు"అని, రేవంత్ నేటి జర్నలిజంలో ఉన్న పరిస్థితులను విశ్లేషిస్తూ వ్యాఖ్యానించారు. గతంలో మేం ప్రెస్ మీట్ లు నిర్వహించినప్పుడు సబ్జెక్టుపై జర్నలిస్టులతో వివరాలు తీసుకునే వాళ్లం.కానీ ఇవాళ వింత పోకడలు వచ్చాయి. ఈ వింత పోకడలకు రాజకీయ పార్టీలు తోడయ్యాయి. ఈ వ్యవస్థను కూడా నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నాయి. రాజకీయ నాయకుల విశ్వసనీయతలాగే, జర్నలిస్టుల విశ్వసనీయత కూడా వేగంగా సన్నగిల్లుతోంది. అందుకే నిజమైన జర్నలిస్టులు దీనికి ఒక లక్ష్మణ రేఖ గీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిజమైన జర్నలిస్టులు, జర్నలిస్టుల ముసుగు తొడుక్కున్న వారిని మీరే వేరు చేయాల్సిన అవసరం ఉంది.లేకపోతే దేశ భద్రతకే ప్రమాదకరంగా మారే పరిస్థితి ఏర్పడుతుంది.కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఉప్పు లేని వంట రుచి ఉండదు.. అలాగే ప్రజా సమస్యలపై పోరాటంలో ఎర్రజెండా కనిపించినప్పుడే ఆ సమస్యల పరిష్కారం జరుగుతుంది. ప్రభుత్వ ప్రకటనల్లో నవ తెలంగాణకు సమాన ప్రాధాన్యతనిస్తాం. ఆనాడైనా.. ఈ నాడైనా కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టుల సహకారం ఎంతో ఉంది. భవిష్యత్తులో కాంగ్రెస్ కమ్యూనిస్టుల మధ్య సహకారం ఇలాగే కొనసాగాలి. కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి పని చేస్తే ప్రజలకు మరింత ప్రయోజనం ఉంటుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సీపీఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

(మొదటి పేజీ తరువాయి)

తెలియదని అన్నారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని.. దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షంలోని నాయకులే రాహుల్ ఉపయోగించిన భాషను వ్యతిరేకిస్తున్నారు. దేశ ఆర్థిక స్థితిని డెడ్ ఎకానమీగా మీరెలా చెప్పగలరని ప్రశ్నిస్తున్నారు. రాహుల్ చిన్న పిల్లాడు కాదని, ప్రతిపక్షనాయకుడి హోదాకు తగ్గట్టుగా వ్యవహరించాలని రిజిజు సూచించారు. అధికారులను బెదిరించడం, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదన్నారు.

ఉద్దేశపూర్వకంగా పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకోవడం వల్ల అంతిమంగా ఓడిపోయేది ప్రతిపక్ష ఎంపీలే అని రిజిజు వ్యాఖ్యానించారు. 'ప్రతిపక్షం సభను పనిచేయనివ్వడం లేదు. ప్రజల సమస్యలను లేవనెత్తలేని ఎంపీలకు అధిక నష్టం జరుగుతుందని అన్నారు. చర్చలు పార్లమెంటరీ నియమాల ప్రకారం జరగాలని లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ- చైర్మన్ ఇద్దరూ స్పష్టం చేశారని రిజిజు అన్నారు.ప్రతిపక్ష నేత దేశానికి హాని కలిగించే ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారని మండిపడ్డారు.

## కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. అప్పటి ఆంధ్రా పాలకులకు కేసీఆర్, హరీష్‌రావు తలొగ్గి కాంప్రమైజ్ అయ్యారని ఫైర్ అయ్యారు మహేష్ కుమార్ గౌడ్.బనకచర్ల ప్రాజెక్టు సంపూర్ణంగా పూర్తయితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మహేష్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుకట్ట వేశామని గుర్తుచేశారు. బీఆర్‌ఎస్ నాయకుల తప్పిదాలు బయటకు వస్తాయని పసిగట్టి తమ ప్రభుత్వంపై ముందే ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బనకచర్ల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది... దాన్ని సరిదిద్దే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ పరిగి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో ముఖ్య ఉద్దేశం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడం, వారి సమస్యలు తెలుసుకోవడం అని ఆయన స్పష్టంగా తెలిపారు. మేము అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యలో ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ పాదయాత్రను ప్రారంభించాం. ఇది కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాదు. ప్రజల జీవితాల్లో ఎదుర వుతున్న వాస్తవాలను నేరుగా తెలుసుకోవడానికి, వారి సలహాలు, సూచనలు స్వీకరించడానికి ఇదొక సాధనంలా వుంది,' అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ యాత్రల నుండి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర వరకు పాదయాత్రలు దేశ ప్రజలను చైతన్యపరిచిన ఉదాహరణలుగా నిలిచాయని గౌడ్ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన పాదయాత్రలు కూడా ప్రజల్లో కొత్త ఆశలు నింపాయన్నారు. అదే దారిలో టీ-పీసీసీ ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఈ యాత్రలో ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌తో పాటు- రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తదుపరి పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొననున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు.

తెలంగాణ రాష్ట్రాన్ని ఏడున్నర లక్షల కోట్ల అప్పులతో తాము అధికారం చేపట్టామని, అయినప్పటికీ ప్రతి నెలా 6 వేల కోట్ల అప్పు చెల్లిస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గౌడ్ వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిబంధనపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టు-బడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకే స్పందనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. వారికి న్యాయం చేయడమే మా లక్ష్యం, అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## బీసీ హక్కుల కోసం చలో ఇందిరా పార్క్, ఆగస్టు 2న మహా ధర్నా

### బీసీలను మోసగించిన కాంగ్రెస్‌ను ప్రశ్నిద్దాం: గోద పాండు

**మైలర్‌దేవ్‌పల్లి, 01 ఆగస్టు,(వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను ఇప్పటికీ అమలు చేయకపోవడాన్ని తీవ్రంగా నిరసిస్తూ, బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆగస్టు 2న ఉదయం 10 గంటలకు హైదరాబాదు ఇందిరా పార్క్ వద్ద బీసీ మహా ధర్నా నిర్వహించ బడుతోంది. ఈ సందర్భంగా మైలర్ దేవ్ పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు గోద పాండు ఒక ప్రకటనలో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బీసీలను అడుగడుగునా మోసం చేస్తోంది. కామారెడ్డి డిక్లరేషన్‌లో



పేర్కొన్న 42 శాతం రిజర్వేషన్లు ఇప్పటికీ అమలులోకి రాలేదు. కాలయాపన చేస్తూ బీసీల ఆశలను కల్లబొసుతోంది. కాంగ్రెస్ అరాచకాలను బహిరంగంగా ప్రజలకు తెలియజేయాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకే ఈ 'చలో ఇందిరా పార్క్' ధర్నాను విజయవంతం చేయాలి. బీసీలందరూ వేలాదిగా తరలిరావాలి.అని పిలుపునిచ్చారు.

## అధ్యక్షులుగా ఎన్నికైన జయప్రకాశ్‌కు కొంపల్లి జగదీష్ శుభాకాంక్షలు

**మైలర్‌దేవ్‌పల్లి, 01 ఆగస్టు,(వార్త వేదిక సూర్య):**
రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని ఇందిరా గాంధీ హౌసింగ్ సొసైటీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సంకూరి జయప్రకాష్‌ను శుక్రవారం రంగారెడ్డి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన




జయప్రకాష్‌కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం అనంతరం కొంపల్లి జగదీష్ మాట్లాడుతూ, జయప్రకాష్ నాయకత్వంలో హౌసింగ్ సొసైటీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి భాస్కర్, నేత కల్ల కిషోర్ రెడ్డి, మల్లేష్, నేత, రమేష్ పున్న రాజు నేత తదితరులు పాల్గొన్నారు.

## సమైక్యంగా నాయకుల అభినందన

### - జయప్రకాష్‌కు ప్రజా మద్దతు వెల్లువ

**మైలర్‌దేవ్‌పల్లి, 01 ఆగస్టు,(వార్త వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ కాలనీలో నూతనంగా ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సంకూరి జయప్రకాష్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు జయప్రకాష్ కి శుభాకాంక్షలు




తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులతో పాటు కాలనీ యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సొసైటీ అభివృద్ధికి ఆయన నాయకత్వంలో ముందడుగు పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జయప్రకాష్ ని అభినందించిన ప్రముఖులలో సోమ శ్రీనివాస్, కాళిదాసు, కే. రామలింగయ్య గుప్తా, మల్లేష్, ఓం ప్రకాష్, బాలరాజ్ యాదవ్, సోమ అశోక్, రవి ముదిరాజ్, సోమ సందీప్, పి. జగన్, రమేష్ రెడ్డి, గోపాల్ నాయక్, కిషన్ నాయక్, బీం రెడ్డి సార్, వీర రాఘవాచార్యులు, ఎస్. హనుమంత్ సాగర్, రాధాకిషన్ పరిహార్, విజయ్, ఎల్.ఐ.సి. అరుణ్, రవి, ఆకుల శ్రీనివాస్, సూపురాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కీచక ఉపాధ్యాయునిపై ఫోక్సో కేసు నమోదు

### - బదిలీపై వెళ్లిన తప్పనిశిక్ష

**చెన్నూర్, 01 ఆగస్టు,(వార్త వేదిక సూర్య):** విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కోటపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అట్టెం అశోక్ పై పోలీసులు ఎట్టకేలకు పోక్సో కేసు నమోదు చేశారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్ఎం అట్టెం అశోక్ తమపై అసభ్యంగా ప్రవర్తిస్తూ, వేధింపులకు గురిచేస్తున్నాడని గతంలో విద్యార్థినిలు రోడ్డుపై బైఠాయించి ఆందోళన జరిపిన విషయం విదితమే, అనంతరం అతనిని పై అధికారులు బదిలీ చేసి చేతులు దులుపుకున్నారు. ఈ విషయంపై సిఐ బన్సీలాల్, ఎస్ఐ రాజేందర్ మాట్లాడుతూ.. విద్యార్థుల తరపున జిల్లా బాలబాలికల సంరక్షణ అధికారి ఆనంద్ నిందితుడైన ప్రధానోపాధ్యాయుడు అశోక్ విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, వారిని వేధిస్తున్నాడని మాకు ఫిర్యాదు చేయడంతో నిందితునిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు అయన పేర్కొన్నారు.




## నాంపల్లి మండల మహిళా సమాఖ్య నూతన ఏపీఎంగా శోభారాణి

**నాంపల్లి, ఆగష్టు 01(వార్త వేదిక సూర్య):**
నాంపల్లి మండల మహిళా సమైక్య కార్యాలయంలో నూతన ఏపీఎంగా శోభారాణి బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం నాంపల్లి మండల సమైక్య అధ్యక్షురాలు గాలెంక ఇందిర శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీసీ నాగమణి, సత్యనారాయణ, సత్యం, శ్రీశైలం, సావిత్రి, పద్మ, గీత తదితరులు పాల్గొన్నారు.



## మణికొండలో యువ నేతలకు పదవులు

### సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి సమక్షంలో నియామక పత్రాల పంపిణీ

**మైలర్‌దేవ్‌పల్లి, 01 ఆగస్టు,(వార్త వేదిక సూర్య):**
భారత రాష్ట్ర సమితి మణికొండ మునిసిపాలిటీ అధ్యక్షుడు ధూళిపాళ సీతారాం మరియు పార్టీ స్థానిక సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం, మాజీ మంత్రి మరియు ప్రస్తుత మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర పార్టీ యువ నాయకుడు రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లొల్ల కార్తీక్ రెడ్డి లను పార్టీ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో



యువజన విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్ సమక్షంలో యువజన విభాగపు వర్కింగ్ ప్రెసిడెంట్ గా పి. శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరం సుమన్, ఉపాధ్యక్షులుగా కందద ప్రవీణ్, ఏ. తిరుపతి, కార్యదర్శిగా ఏం. శ్రవణ్ లను నియమించారు. అలాగే, క్రిస్టియన్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు కొలువురి జయరామ్ సమక్షంలో విభాగపు ప్రధాన కార్యదర్శిగా బండి శ్యామ్ సుందర్,



ఉపాధ్యక్షులుగా యాలల బెన్నీ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ప్రమోద్, కార్యదర్శిగా ఏం. కృపాకర్, ఉప కార్యదర్శిగా రఘు వంశీ, కోశాధి కారిగా శేషనాగ్ షిండేలను నియమించారు. పదవులు స్వీకరించిన యువ నాయకులకు నియామక పత్రాలు అందజేసి పార్టీ తరపున అభినందనలు తెలిపారు.

## శిధిలావస్థలో ఉన్న కింగ్స్ వే పాఠశాల..

### విద్యార్థుల పరిస్థితిపై కమిషన్ తీవ్ర ఆందోళన

**సికింద్రాబాద్, 01 ఆగస్టు,(వార్త వేదిక సూర్య):**
సికింద్రాబాద్‌లోని కింగ్స్ వే ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు అపర్ణ మరియు




గోగుల సరిత శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలు, విద్యా వ్యవస్థలోని నిర్లక్ష్యం, మధ్యాహ్న భోజన నాణ్యతలపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ పాఠశాలలో ప్రాథమిక, ఉన్నత స్థాయిల్లో చదువుతున్న దాదాపు 200 మంది విద్యార్థులకు కనీస వసతులు కూడా లేవని వారు గుర్తించారు. పాఠశాల భవనం పూర్తిగా శిధిలావస్థకు చేరిందని, విద్యార్థుల భద్రతకు పెద్ద ప్రమాదమని వ్యాఖ్యానించారు. విద్యా అధికారులు, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుల తీరులో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందని మండిపడ్డారు. విద్యార్థులకు సరఫరా చేస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతపై పరిశీలన నిర్వహించగా, ఆహారపు రుచి, శుభ్రత, పోషక విలువల లోపాలు స్పష్టంగా కనిపించాయని వెల్లడించారు. వెంటనే ఆ భోజన సరఫరా బాధ్యత వహిస్తున్న ట్రస్ట్ యాజమాన్యాన్ని పిలిపించి, సూటిగా ప్రశ్నించారు. నాణ్యతలో మరింతగా లోపాలు కనిపిస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకోకుండా ఉండబోమని హెచ్చరించారు. భవన దుస్థితిని దృష్టిలో పెట్టుకుని, విద్యార్థులను ఇతర సమీప పాఠశాలలకు బదిలీ చేయాలని హెడ్‌మాస్టర్‌కు సూచించారు. పిల్లల హక్కులను లౌల్యంగా తీసుకుంటే, ఏ వ్యక్తి అయినా వారిని రక్షించేందుకు కమిషన్ వెనుకాడదని స్పష్టం చేశారు. ఈ సందర్శన ద్వారా పాఠశాలలోని సమస్యలు వెలుగులోకి వచ్చాయి.




## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

**ఎల్ బి నగర్, ఆగష్టు 01(వార్త వేదిక సూర్య):**
హయత్ నగర్ శ్రీ మహాగాయత్రీ నగర్ నందు ముద్దం పరమేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బేడా బుడగ జంగం సభ్యులు దాదాపు 80 మంది శుక్రవారం ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారి సమక్షంలో
బిఆర్ఎస్ పార్టీలో చేరిక కావడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తుంది అని అన్నారు.
పార్టీలో చేరిక అయిన వారిలో ముఖ్యంగా తూర్పాటి చిన్న కోటయ్య, శ్రీనివాసులు, కోటయ్య, వెంకటేష్, యాదగిరి, సత్యనారాయణ, రామస్వామి మరియు మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, మల్లీశ్వరి, భాస్కర్ సాగర్, గుడాల మల్లేష్ ముదిరాజ్ తదితర నాయకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## గ్రూప్స్,బ్యాంకింగ్ రిక్రూట్మెంట్‌లకు ఉచిత శిక్షణ

### - సంగారెడ్డి బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ టి ప్రవీణ్

**సంగారెడ్డి, ఆగష్టు 01(వార్త వేదిక సూర్య):**
సంగారెడ్డి మరియు మెదక్ జిల్లాలకు చెందిన అర్హులైన అభ్యర్థులకు గ్రూప్స్ ఆర్ఆర్బీ ఎస్ఎస్సి మరియు బ్యాంకింగ్ రిక్రూట్మెంట్లకు ఉచిత ఫౌండేషన్ కోర్సు ప్రోగ్రాం ఆగస్టు 25 నుండి 150 రోజులపాటు బీసీ స్టడీస్ సర్కిల్ సంగారెడ్డి నందు నిర్వహిస్తున్నారని సంగారెడ్డి బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ టి ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత, తల్లిదండ్రుల వార్షికోదాయము గ్రామీణ ప్రాంతంలో 1,50,000 పట్టణ ప్రాంతంలో రెండు లక్షల లోపు ఉన్నవారికి అవకాశం ఉన్నట్లు



తెలిపారు. డిగ్రీలో వచ్చిన అది అత్యధిక మార్కులు మరియు రోల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారము ఎంపిక జరుగుతుందని కోచింగ్కు ఎంపికైన అభ్యర్థులు విధిగా 75% హాజరు శాతం కలిగిన వారికి నెలకు ?1000 చొప్పున ఐదు నెలలు స్టైఫండ్ ఇస్తున్నట్లు తెలిపారు. బిసి, ఎస్సీ, ఎస్టీ ఈ బీసీ అభ్యర్థులు www.tgbcstudycircle.cgg.gov.in వెబ్సైట్ ద్వారా ఆగస్టు 11 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 08455 - 277 015, 9494390803, లేదా బిసి స్టడీ సర్కిల్ కార్యాలయం వెలుగు ఆఫీస్ క్యాంపస్ బైపాస్ రోడ్ సంగారెడ్డి నందు ఆఫీస్ వేళలో నేరుగా సంప్రదించగలరని తెలిపారు.

## గొర్రెలలో వ్యాధి నివారణకు టీకాలు వేయించడమే ప్రధానం

### - జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి,ఆగష్టు 01(వార్త వేదిక సూర్య):**
ముందస్తు చర్యలే గొర్రెల ప్రాణాలను కాపాడుతాయని వ్యాధుల నివారణకి టీకాలు ప్రధాన సాధనమని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం సంగారెడ్డి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గొర్రెలలో వచ్చే నీలి నాలుక వ్యాధి వల్ల గొర్రెలకాపరులు తీవ్రంగా నష్టపోతున్నారని గొర్రెల లో నీలి నాలుక వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండడం కోసం ప్రభుత్వం గొర్రెలకు కు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నదని గొర్రెల పెంపకం దారులకు సూచించారు. నీలి నాలుక వ్యాధి వైరస్ వల్ల వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ వ్యాధి సోకిన గొర్రెలకు జ్వరం రావడం నోరు వాచి నీరు వదలడం లాంటి లక్షణాలతో గొర్రెలు చివరికి మరణించడంతో గొర్రెల పెంపకం దారులు తీవ్రంగా నష్టపోతున్నారని అలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండడం కోసం ప్రభుత్వం గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమాన్ని గొర్రెల పెంపకం దారులు వినియోగించుకోవాలన్నారు. సకాలంలో తమ గొర్రెలకు నీలి నాలుక వ్యాధి టీకాలు వేయించడం వల్ల వ్యాధి నుండి తమ గొర్రెలకు రక్షణ కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ఈ



సందర్భంగా తాళ్లపల్లి గ్రామంలో పదిమంది గొర్రెల కాపరులకు చెందిన 900 గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయించాలని అధికారులకు సూచించారు. గొర్రెల రైతులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిణి వసంతకుమారి, పశు వైద్య శాఖ సహాయ సంచాలకులు, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.





## చెట్ల కొమ్మలు పిచ్చి మొక్కలు చెత్త తొలగింపు చర్యలు చేపట్టాలి

**ఈనెల 01న ప్రచురించిన "వార్త వేదిక సూర్య "దినపత్రికలో వార్త"కు స్పందించిన మున్సిపల్ అధికారులు**

**మోత్కూరు, ఆగస్టు 01(వార్తా వేదిక సూర్య):** మున్సిపల్ కేంద్రంలోని 7వ, వార్డులో ఉన్న వడ్డెర కాలనీలోని ఓ వీధిలో చెట్ల కొమ్మలు , పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో నిండిపోయి కాలనీవాసులు సజావుగా నడవలేని పరిస్థితి నెలకొందని ఈ నెల 01న "చెట్ల కొమ్మలు, పిచ్చి మొక్కలు చెత్త తొలగింపుకు చర్యలు చేపట్టాలి." వార్త వేదిక సూర్య" దినపత్రిక "లో ప్రచురించిన "వార్త" కు మున్సిపల్ అధికారులు స్పందించి అక్కడ పేరుకపోయిన చెత్తను చెట్ల కొమ్మలను మున్సిపల్ సిబ్బంది చెత్తా తొలగింపు పనులకు శ్రీకారం చుట్టారు. తమ సమస్యను వెలుగులోకి తీసుకవచ్చిన "వార్త వేదిక సూర్య "దినపత్రిక" తీసుక రావడం పట్ల ఆ కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

**మోత్కూరు, ఆగస్టు 01(వార్తా వేదిక సూర్య):** పుట్టిన ప్రతి బిడ్డ తల్లిపాలను గంట లోపు ముర్రుపాలు పట్టించాలని అంగన్ వాడి సూపర్వైజర్ సి.హెచ్. జ్యోతి అన్నారు. శుక్రవారం నాడు తల్లిపాలు వారోత్సవాలలో భాగంగా మున్సిపల్ కేంద్రంలో ర్యాలీ



తీశారు. అనంతరం అంగన్ వాడీ కేంద్రాలలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డలకు గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే ఆ తల్లి నుంచి వచ్చే పాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. పుట్టిన బిడ్డలకు ఇతర ఏలాంటి పానీయాలు పట్టించవద్దని కోరారు. ఆ"యా"కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయా"లు తల్లులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుడికి ఘన సన్మానం...

**మోత్కూరు, అగష్టు 01 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన మాజీ సైనికుడు జినుకల రమేష్ కు శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద స్థానికులు ఆయనను ఘనంగా సన్మానించారు రాజస్థాన్‌లో జూలై 31 పదవీ



వీరమణ చేసిన రమేష్ ఇండియన్ ఆర్మీలో 22 ఏళ్లుగా సుదీర్ఘంగా పని చేశారు. రమేష్ చిన్నతనం నుంచే దేశానికి సేవ చేయాలను సంకల్పతో ఆర్మీలో చేరి 22ఏళ్ల పాటు దేశానికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని బాల్య స్నేహితులు తెలిపారు. సన్మానం చేసిన వారిలో స్థానిక ఎస్సై కొంపల్లి సతీష్,, బాల్య స్నేహితులు పోచం హరిప్రసాద్, సజ్జనం కరుణాకర్, బుంగపట్ల మత్స్య గిరి, బబ్బురి పాండు లెంకల లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## ఏ.పీ.ఎంగా పక్కీరయ్య బాధ్యతలు స్వీకరణ

**మోత్కూరు, ఆగస్టు 01(వార్తా వేదిక సూర్య):** ఇందిరా క్రాంతి పథకం భాగంగా అనుబంధంగా వెలుగు ఏపీఎం గా పక్కిరయ్య శుక్రవారం నాడు మండల మహిళ సమాఖ్య (ఎం .ఎస్.) బాధ్యతలు శుక్రవారంనాడు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో ఉన్నటువంటి మహిళా సమాఖ్యలను బలోపతం చేయడంతో పాటు మహిళలను ఆర్థికంగా ఎదిగేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తన కార్యాలయంలో పనిచేసే వెలుగు సీ.సీ.లు, వి. బి.కే లకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు.

## రుణమాఫీ చేయకుంటే ఆందోళన చేపడుతాం

**బిఆర్ఎస్ నాయకులు చింత కింది కిరణ్**



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 01(వార్తా వేదిక సూర్య):** చేనేత కార్మికులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వం కాల యాపన చేస్తుందని , బిఆర్ఎస్ పట్టణ నాయకులు చింత కింది కిరణ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నెల లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి డబ్బులు కట్టించుకుని తిరిగి మరల నెలకు మిత్తి కట్టండి అని అంటూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీ చేస్తామని సంవత్సరం గడుస్తున్న నే టికి కార్యరూపం దాల్చలేదని , రుణమాఫీ చేయకుంటే ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.



# ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

### యాట పోతూ, పట్టువస్త్రాలను లబ్ధిదారులకు అందజేత

**ఆత్మకూరు (ఎం), ఆగస్టు 01 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం తిమ్మాపూరం గ్రామంలో వేముల అరుణ ఉపేందర్ ల ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారుల ఇందిరమ్మ ఇళ్లను గృహ



ప్రవేశం చేసి వారికి పట్టు వస్త్రాలు పెట్టి, ఇచ్చిన మాట ప్రకారం యాట పోతును అందజేశారు. అనంతరం గృహప్రవేశం చేసి ప్రత్యేక పూజా నిర్వహించారు. ఆ తర్వాత ఇల్లును సందర్శించి వంటగదిలో పాలు పొంగించారు. ఇందిరమ్మ ఇల్లు వచ్చినందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

గత కొన్నిఏళ్లుగా ఇల్లు కట్టుకోలేని స్థితిలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు రావడంతో చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీర్ల ఐలయ్య లకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, మాజీ జడ్పీటీసీ సభ్యులు కొడిత్యాల నరేందర్ గుప్తా,ప్యాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్,మాజీ సర్పంచ్‌లు నగేష్,వెంకట్ రెడ్డి,అనంత రెడ్డి,మాజీ ఎంపీటీసీలు,విసరపు వెంకటేష్,సిద్దులు, అబ్బాసాయిలు, యూత్ నాయకులు, విద్యార్థి నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## తప్పుడు పత్రాలతో కళ్యాణ లక్ష్మి చెక్కును అందుకున్న బాధితులను విచారించిన మండల రెవెన్యూ అధికారులు

**మోత్కూరు, ఆగస్టు 01(వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన :కళ్యాణ లక్ష్మి పథకంలో తప్పుడు పత్రాలతో లబ్ధి పొంది ఘటన మండలంలోని పాలడు గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటన జిల్లాలో కలకలం రేగింది. 2011 సంవత్సరంలో పెళ్లి 2025 సంవత్సరంలో కళ్యాణ లక్ష్మి చెక్కు అందుకున్న తీరుపై జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ప్రత్యేక విచారణ కమిటీ వేశారు.'ఈ కమిటీలో మోత్కూరు. తహశీ ల్దార్ జ్యోతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుమన్‌లను సభ్యులుగా నియమించారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు ఈ కమిటీ శుక్రవారం పాలడుగు గ్రామాన్ని సందర్శించి అక్రమంగా కళ్యాణ లక్ష్మి చెక్కు పొందిన సోమలక్ష్మమ్మ కుటుంబ సభ్యులను ప్రత్యక్షంగా కలుసుకుని, వారు సమర్పించిన పత్రాలను జాగ్రత్తగా పరిశీలించారు. విచారణలో వల్లపు రాధిక వివాహం కూడా 2011లోనే జరిగినట్లు,ఆమెకు 7 సంవత్సరాల కుమారుడు,5 సంవత్సరాల కుమార్తె ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. అక్రమ పత్రాల ఆధారంగా లబ్ధి పొందినట్లు గుర్తించి, తక్షణమే ప్రభుత్వం నుంచి పొందిన మొత్తాన్ని తిరిగి చెల్లించాలన్న ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, తప్పుదోవలో సమర్పించిన పత్రాల ద్వారా మోసం జరిపినందుకు సంబంధించి క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయని కమిటీ సభ్యులు వారిని హెచ్చరించారు. విచారణ అనంతరం తహశీల్దార్ జ్యోతి విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలలో ఏ ఒక్కరు తప్పుడు పత్రాలను సృష్టించి లబ్ధి పొందాలనుకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పూర్తి నివేదికను త్వరగా పూర్తిచేసి జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ కు నివేదిక ఇస్తామని తెలిపారు.



# అంకితభావంతో పని చేస్తే మంచి గుర్తింపు

**- గెజిటెడ్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 01(వార్తా వేదిక సూర్య):** అంకితభావంతో విధులు నిర్వహించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని గెజిటెడ్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్ రెడ్డి అన్నారు . శుక్రవారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.కే. రాజారెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా రాజారెడ్డి దంపతులను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించినప్పుడే ఉపాధ్యాయులకు గుర్తింపు ఉంటుందని అన్నారు. పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించి బడి బాట కార్యక్రమంలో విద్యార్థుల సంఖ్య పెంచడం అభినంద నీయమని అన్నారు. పాఠశాల అభివృద్ధి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన రాజారెడ్డిని పలువురు కొనియాడారు.

విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి , పోచంపల్లి భువనగిరి ఎంఈఓ లు ప్రభాకర్, నాగవర్ధన్ రెడ్డి, గెజిటెడ్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్ రెడ్డి, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు యాదయ్య, నాయకులు సిరికొండ నరసింహారావు , ఉపా ధ్యాయులు బ్రహ్మాచారి, అనిత, రేవతి ,అలివేలు ,సవిత, రమాదేవి ,అంజయ్య ,జానకి, రాములు , ఉపేందర్ , కృష్ణ, తదితరులు పాల్గొన్నారు .






## అఖిలభారత జాతీయ ఓబిసి మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరణ

**గట్టుప్పల, ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య):** గట్టుప్పల మండల కేంద్రంలో అఖిలభారత జాతీయ ఓబీసీ 10 వ మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించిన బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ బిసి నాయకులు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ బిసిలకు రాజకీయ ప్రాతినిధ్యం లభించేల కేంద్రం ప్రభుత్వం పై ఒత్తిడి తెవలని దేశవ్యాప్తంగా బీసీల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఉద్యమాల్లో మరొక చరిత్రాత్మక ఘట్టంగా నిలవబోయే ఆగస్టు 7 న గోవా లో జరిగే "అఖిల భారత జాతీయ ఒబీసీ 10వ మహాసభ ను విజయవంతం చేయాలని అలాగే దేశవ్యాప్తంగా బీసీలను ఒక గొడుగు కిందకి తీసుకువచ్చే ఉద్దేశంతో గోవాలో మహాసభ నిర్వహించబోతున్నమని ప్రతి బీసీ యువకుడు ఈ మహాసభ మన హక్కుల సాధనకు చైతన్యరేఖ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు గోపాల్ గౌడ్, యువజన సంఘం మండల అధ్యక్షుడు చిలువేరు వేణు, బీసీ యువజన సంఘం నాయకులు రాఘ వేంద్ర గౌడ్ ,రమేష్, ప్రవీణ్ నరసింహ, శ్రీశైలం ,స్వామి ,హనుమంతు ,మనోజ్ ,గిరి ,కిషన్ వంశీ శివ ప్రశాంత్ ,నరేందర్ నాగేష్ ,రవి ,మహేష్, ఉపేందర్ కర్నాటి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## బోగారంలో డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**రామన్నపేట, ఆగస్టు 01(వార్తా వేదిక సూర్య):** రాచకొండ సిపి ఆదేశానుసారం శు క్రవారం రోజు రామన్నపేట మండల పరిధిలోని బోగారం గ్రామంలో ప్రజలకు సైబర్ నేరలగురించి, లోన్ యాప్ గురించి, బెట్టింగ్ యాప్ గురించి,ఓటిపి ఫ్రాడ్ నేరాలు మరియు డ్రగ్స్ గురించి, గంజాయి,పేకాట లాంటి వ్యాసనాలపై అవగాహన




కల్పించారు .ప్రజలు మరియు యువత వీటి బారిన పడి కష్టపడి సంపాదించిన డబ్బులను పోగొట్టుకుంటున్నారని,యువత చెడి పోతున్నారని వీటి జోలికి పోకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పైన తెలిపిన నేరాలకు ఎవరైనా పాల్పడి నట్లయితే చట్ట ప్రకారం చర్యలు తిసుకోనబడునని సూచించారు. ఈ కార్యక్రమం లో చౌటుప్పల్ ఎసిపి పి.మదుసూదన్ రెడ్డి, రామన్నపేట సిఐ ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్ఐ డి.నాగరాజు మరియు సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## గుండాల నూతన ఎస్ఐ తేజంరెడ్డికి ఘన సన్మానం..

**మోత్కూరు, ఆగస్టు 01(వార్తా వేదిక సూర్య):** ఇటీవల గుండాల మండల నూతన ఎస్.ఐ.గా బాధ్యతలు స్వీకరించిన తేజం రెడ్డి కి వికలాంగుల హెల్పింగ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు సింగారం రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఘనంగా సన్మానించారు. మండలంలో ఇప్పటివరకు పనిచేసిన ఎస్ఐ సైదులు హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వెళ్ళారు. నూతనంగా బాధ్యతలు



చేపట్టిన తేజం రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలు శాంతిభద్రతల విషయంలో పోలీసులకు సహకరించాలని అన్నారు. మండలంలో అక్రమ మద్యం, గంజాయి, మాధకద్ర వ్యాల వినియోగంపై కఠినంగా చర్యలు తీసుకుంటామని, అక్రమ ఇసుక తరలించే వారిపై చర్యలు ఉంటాయని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైన చర్యలు తీసుకుంటానని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఐలయ్య, వెంకటేష్, యాదగిరి,తదితరులు పాల్గొన్నారు

## విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.

నల్లగొండ : చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## కస్తూర్బా బాలికల పాఠశాల కళాశాలలో ఆగస్టు 2న స్పాట్ అడ్మిషన్‌లు

### పిజి సిఆర్టి మ్యాస్ బోధన కోసం గెస్ట్ ఫ్యాకల్టీకి ఆహ్వానం

**యాదాద్రి భువనగిరి, ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,జూనియర్ కళాశాలలో ఆగస్టు 2న స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని పాఠశాల ప్రత్యేక అధికారి నాకోటి చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 10 సీట్లు, 10వ తరగతిలో 3 సీట్లు, జూనియర్ కళశాల ప్రథమ సంవత్సరం యందు ఎంపీసీ ప్రథమ సంవత్సరం -15 సీట్లు, బైపిసి ప్రథమ సంవత్సరం - 5 సీట్లు, ఎంపీసీ ద్వితీయ సంవత్సరం-17, బైపిసి ద్వితీయ సంవత్సరం - 24 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. స్పాట్ అడ్మిషన్ల కోసం టి.సి,



బోనోఫైడ్, ఆధార్ కార్డు, పదవ తరగతి మార్కుల మెమో, 3 పాస్ ఫోటోలు తీసుకొని అడ్మిషన్ల కోసం దరఖాస్తుదారులు హాజరు కావాలని కోరారు.

**గెస్ట్ ఫ్యాకల్టీకి ఆహ్వానం**

కస్తూరిబా బాలికల జూనియర్ కళశాలో బోధించుటకు గెస్ట్ ఫ్యాకల్టీ పిజి సిఆర్‌టి మ్యాథ్స్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారి నాకోటి చంద్రకళ గ తెలపడం జరిగింది. అప్లై చేసుకోవాలి అనుకున్న వారు గమనిక : అర్హతలు : ఎమ్మెస్సీ మ్యాథ్స్, బిఈడి ,మరియు టెట్ అర్హతలు ఉన్నవారు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నూతన భవనానికి స్థలం కేటాయించాలని తహసీల్దార్‌కి వినతి పత్రం అందచేత

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య):**
మండలం జనగాం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర నూతన భవనాన్ని నిర్మించుటకు మునుగోడు నియోజవర్గ శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు కావడంతో ఇట్టి నూతన భవనాన్ని నిర్మించుటకు గ్రామ కంఠంలోని ఉన్న భూమిని పరిశీలించి ఆరోగ్య ఉప కేంద్రానికి స్థలం కేటాయించాలని గ్రామ ప్రజలు సంస్థాన్ నారాయణపురం మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.అనంతరం తహసీల్దార్ సానుకూలంగా



స్పందించి జనగాం గ్రామంలో ఉన్న గ్రామ కంఠంలో ఉన్న భూమిని పరిశీలించి ఆరోగ్య ఉప కేంద్ర నూతన భవనానికి సరిపడా స్థలాన్ని కేటాయించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,నాగులపల్లి శ్రావణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బక్కతట్ల వెంకటేష్, తొలుపూరి యాదగిరి,యువజన కాంగ్రెస్ నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్ గ్రామ ప్రజలు శనిగల జంగయ్య,మంచాల దశరథ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి, ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం రోజు భువనగిరి మండలం కూనూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామంలో ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని అవి ఏ ఏ దశలో ఉన్నాయ



అని ఎంపి డి ఓ ని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు నిర్మాణ పనుల జరిగినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణానికి ఉపయోగించే ఇసుక, ఇటుకలని పరిశీలించారు. ఇందిరమ్మఇండ్ల నిర్మాణాల లబ్ధిదారులకు ఇసుక,సిమెంట్, స్టీల్,ఇటుక వంటివి రేట్లు మాట్లాడి తక్కువ ధరలకే ఇప్పిస్తున్నారని అని సంబంధిత అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కొమ్మాయిగూడెం గ్రామ సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

**రామన్నపేట, ఆగస్టు 01(వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండల పరిధిలోని కొమ్మాయిగూడెం గ్రామంలో తీవ్రంగా నెలకొన్న మంచిరు, కుక్కలు, కోతుల బెడద సమస్య నుండి ప్రజలను కాపాడాలని,వెంటనే అధికారులు చొరవ చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు. శుక్రవారం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల కోసం ఇంటింటి సర్వే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రజల సంఖ్య కనుగుణంగా సరిపడ మంచినీటి బోర్లు లేక ప్రజల తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.



కుక్కల సమస్య తీవ్రంగా పేరుకుపోయి పశువులను మనుషులను గాయాల పాలు చేస్తున్నాయన్నారు. ప్రత్యేక అధికారులు అందుబాటులో ఉండకపోవడంతో ప్రజా పాలన గాడిదప్పిందని గ్రామాల్లో సమస్యలు తీవ్రంగా పేరుకుపోయానని వాపోయారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శ శానగొండ వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ నాయకులు ఎర్ర కాటమయ్య, పొట్లచెర్వు నాగయ్య, శానగొండ రాము, జల్లెల మల్లేశం, ఆకిటి శ్రీను,మల్లేశం, మచ్చ నరేష్ బాత్క మారయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర్లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే

# మనమంతా ఐక్యంగా ఉండాలి

**- దరిపల్లి ప్రవీణ్ కుమార్ శాలివాహన కన్వీనర్ యాదాద్రి భువనగిరి జిల్లా**

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య):** కుమ్మర్లు ఆర్థికంగా, విద్య, వైద్య, రాజకీయ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కుమ్మర సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. వీరితోపాటు కో కన్వీనర్ గోపాల్ ఇతర సభ్యులతో కలిసి సంస్థాన్ నారాయణపురం మండలం నూతన కమిటీ అన్ని గ్రామాల ప్రజల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంస్థాన్ నారాయణపురం కన్వీనర్‌గా చిలువేరు శంకర్, కో కన్వీనర్లుగా చిలివేరు సైదులు ఖమ్మంపాటి లక్ష్మణ్, సభ్యులుగా మురుగంటి శ్రీనివాసులు, చిలివేరు యాదయ్య, గుడ్డుపల్లి సత్యనారాయణ, చిలువేరు చిన్నస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. అమ్మవారి దేవాలయాల్లో కుమ్మర్లను పూజారిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. కుమ్మర్లను కులం బీసీ-బి నుండి బీసీ-ఏ లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



కుమ్మర్లకు పింఛన్లు అందించాలని కోరారు. కుండలు తయారు చేసే మట్టిని ఉచితంగా వారికి అందించాలని కోరారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ . మండల కమిటీ మొల్లమాంబ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఈ నూతన కమిటి సమావేశంలో సంస్థాన్ నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాల కుల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి ప్రవీణ్ కుమార్, ఓరుగంటి గోపాల్ తోపాటు తాడూరి డిసిఎం ఆంజనేయులు, తాడూరి సత్యం కుమ్మరి సంఘం అధ్యక్షులు చిలివేరు నరసింహ, సభ్యులు తెలంగాణ బిక్షం చిలువేరు నారాయణ .చిలువేరు వెంకటేశం .చిలువేరు నరసింహ. చిలువేరు అంజయ్య .చిలువేరు సోమయ్య .మురిదొడ్డి శ్రీను .కొట్లూరి నవీన్ .చిలువేరు శంకర్ .చిలువేరు జంగయ్య .రమేష్ .చిలువేరు బిక్షమయ్య .చిలువేరు రమేష్, మంచాల యాదయ్య. చిలువేరు జంగయ్య. చిలువేరు శ్రీశైలం. చిలివేరు కృష్ణయ్య .చిలువేరు అంజయ్య. చిలువేరు వెంకటేష్ చిలువేరు అంజయ్య చిలువేరు పెద్దయ్య బొడ్డుపల్లి లక్ష్మయ్య చిలువేరు కృష్ణయ్య చిలువేరు పెంటయ్య గుడిపల్లి సత్యనారాయణ చిలువేరు గాలయ్య కొట్లూరి లక్ష్మయ్య చిలువేరు లింగయ్య తోపాటు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్‌లకు నాణ్యమైన వైద్యం అందించాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు**
**మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ**
**రికార్డుల పరిశీలన , వైద్య సదుపాయాలు, సౌకర్యాల పట్ల ఆరా**
**మండల వైద్య సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి**

**మోటకొండూరు, ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య):ం**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్ లకు నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.శుక్రవారం రోజు మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది అందరూ రెగ్యులర్ విధులకు హాజరవుతున్నారా లేదా అని ఆరా తీశారు.రోజు కి ఓపికి గా ఎంత మంది వస్తున్నారు అని, ఇప్పటివరకు ఎంతమంది నమోదు అయ్యారని మెడికల్ ఆఫీసర్ ని అడిగి తెలుసుకున్నారు.అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా అని, అవసరమైన మందులను అందుబాటులోఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా అంటువ్యాధులకుఅవసరమైన మందులు నిల్వ ఉంచాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్స్ వద్దకు వెళ్లి మెడిసిన్ బయటికి నుండి తెచ్చుకోమని వైద్య సిబ్బంది ఏమైనా చెప్పారా అని ఆరా తీశారు.







ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గదులు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గత నెల, ఈ నెలలో ఎన్ని ఈ డిడి లు ఎన్ని అని అడిగారు .ఈ ఆసుపత్రి లో ఎన్ని ప్రసవాలు జరిగాయని అని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇక్కడ నుండి మన జిల్లా ఆసుపత్రి కి ఎన్ని కేసులు డెలివరీ కి పంపించారు అని అడిగి అక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ అయినా గర్భిణి కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడుతూ ఆసుపత్రి లో డాక్టర్స్, సిబ్బంది ఎలా రిసీవ్ చేసుకున్నారు , వైద్య సదుపాయాలు ఎలా ఉన్నాయి అని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్స్ చాలా బాగా చూసుకున్నారు సర్ అని ఎలాంటి ఇబ్బంది జరగలేదని, ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా డెలివరీ చేశారని, వాక్సిన్ కూడా వెంటనే వేశారని తెలిపారు. ఆసుపత్రి కి మళ్లీ ఒకసారి వచ్చి చెకప్ చేయించుకోమని కాల్ కూడా చేశారని కుటుంబ సభ్యులు కలెక్టర్ కు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై అశోక్ మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్, డాక్టర్ మోజేస్,వైద్య సిబ్బంది సుగుణ,రజిత, సందీప్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరిలో స్వామివారికి విశిష్ట కళ్యాణ మహోత్సవం

**యాదాద్రి భువనగిరి/ స్వర్ణగిరి/ఆగస్టు 01(వార్తా వేదిక సూర్య):**
కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది. ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో శ్రావణ మాసం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి నిత్యార్చనలు పూర్తి అయిన తరువాత,నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు అష్ట ఐశ్వర్య ప్రాప్తి కోసం మహాలక్ష్మి హావనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కళ్యాణమహోత్సవాన్ని





తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు .తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.స్వర్ణగిరి దివ్య దేవస్థానంలో సాయంత్రం 7:30 నిమిషాలకు శ్రావణమాసం పురస్కరించుకొని శ్రీ పద్మావతి అమ్మవారి కి సహస్ర కుంకుమార్చన సేవ అర్చక స్వాములు నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

## సీపీఐ జిల్లా కమిటీ ఎన్నికైన నాయకులకు ఆత్మీయ సన్మానం

**మోత్కూరు, ఆగస్టు 01(వార్తా వేదిక సూర్య):**
సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా యానాల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య , జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఉప్పల ముత్యాలు లను నియామకాలపై సిపిఐ మోత్కూరు పట్టణ కమిటీ , సివిల్ సప్లై యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు స్థానిక కే.ఆర్. భవనంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులపై, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు.. రానున్న స్థానిక , మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ బలోపతానికి జిల్లాలో అన్ని మండలాల, మున్సిపల్ కేంద్రాలలో పార్టీ తరపున పోటీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, సహాయ కార్యదర్శి పులకరపు మల్లేశం, గీత పని వారాల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, సిపిఐపట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, సహాయ కార్యదర్శి గొలుసుల యాదగిరి, ఏఐటియుసి




మండల కార్యదర్శి జంగ నర్సయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు పోచం కన్నయ్య, బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు పెండెం వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు కడమంచి వీరస్వామి, తాడూరి లక్ష్మీ నర్సయ్య, నిలిగొండ అశోక్, పురుగుల జీడయ్య, మత్స్యగిరి, శ్రీను, పులకరపు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ జనా హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గీత కార్మికుడి కుటుంబానికి పరామర్శ

**యాదాద్రి భువనగిరి,ఆగస్టు 01(వార్తా వేదిక సూర్య):**
రాజా పేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు గొడిశేల శ్రీరాములు అకాల మరణం చెందగా గౌడ జన హక్కుల పోరాట సమితి ( మోకుదెబ్బ ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గుల్లపెల్లి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ... ప్రమాద కరమైన గీత వృత్తి లో నిత్యం అనేక మంది గీత కార్మికులు మృత్యువాత పడుతున్నారు అని, వారి కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అనేక ఇబ్బందులు పడుతున్నాయని, ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి భద్రతకు సంబంధించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, చనిపోయిన గీత కార్మికుడు శ్రీరాములు కుటుంబానికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దూడల లక్ష్మణ్ గౌడ్, దూడల సిద్దయ్య గౌడ్, దూడల వీరస్వామి గౌడ్, మొరిగాడి ఉప్పలయ్య గౌడ్, గడ్డమీది బిక్షపతి గౌడ్, దూది వెంకటాపురం గౌడ సంఘం అధ్యక్షులు గొడిశాల వినయ్ గౌడ్, గొడిశాల కరుణాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## విద్యార్థినులకు యువ నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమం

**నల్లగొండ, ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య):** లయన్స్ క్లబ్ మరియు శేఖర్స్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నల్గొండ విద్యార్థినులకు యువ వికాస్ మరియు కెరియర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల అధ్యాపకుడు డాక్టర్ సుంకరి రాజారామ్ గైడెన్స్ లో విద్యార్థులకు కెరియర్ మరియు యువ వికాస్ సంబంధించిన మెళుకువలను నేర్పించారు. శేఖర్ ఇన్స్టిట్యూట్ వారు మూడవ తేదీ (ఆదివారం) ఉదయం 9: 30 లకు నిర్వహించే డెమో ప్రోగ్రాం కి అటెండ్ అయ్యి, టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న 15 మంది కళాశాల విద్యార్థినులకు ఉచిత కోచింగ్ ఇస్తామని విద్యార్థులకు తెలియజేశారు. ఈ అవకాశాన్ని అందరు విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ కాలేజ్ విద్యార్థులు తోపాటు లైన్స్ క్లబ్ నల్గొండ జిల్లా గవర్నర్ పీఎంజేఎఫ్ మదన్మోహన్ రేపాల మరియు యూత్ ఎంపవర్మెంట్ శ్రీనివాస్ ఎర్రమద, జోన్ చైర్ పర్సన్ కృష్ణయ్య జోన్ చైర్ పర్సన్ ఝాన్సీరాణి , పాస్ట్ ప్రెసిడెంట్ నీలకంఠం శేఖర్ , శేఖర్స్ ఇన్స్టిట్యూట్ అధ్యాపక బృందం జీ.కే అండ్ కరెంట్ అఫైర్స్ ఫ్యాకల్టీ మధు సార్ మరియు అర్థమెటిక్ అండ్ రీజనింగ్ ఫ్యాకల్టీ అశోక్ , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జక్కుల శ్రీనివాస్ యాదవ్‌కు ఘన సన్మానం

**నల్లగొండ,ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య):** అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కన్వీనర్, సర్వీస్ మెన్ సెల్ , తెలంగాణ గా నూతనంగా ఎన్నికైన నల్లగొండ జిల్లా వాసిగా జక్కుల శ్రీనివాస్ యాదవ్ ను శుక్రవారం పట్టణ యాదవ సంఘం ఆధ్వర్యంలో మధ్యలమ్మ దేవాలయంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం అధ్యక్షులు నల్లగాసు విజయ్ కుమార్ మాట్లాడుతూ యాదవ




సోదరులు సోదరీమణులు యాదవ సమాజానికి సేవలు అందించి మరిన్ని పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇదే తరహాలో ప్రతి ఉద్యోగి సంఘాలలో పదవులు పదోన్నతులు పొందిన రాజకీయాలకు అతీతంగా సత్కారాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు నక్క వెంకటేష్ యాదవ్, కొండ్ర శ్రీశైలం యాదవ్, నేతాల వెంకటేష్ యాదవ్, నేతల శ్రీనివాస్ యాదవ్, శవ్వ వెంకటయ్య యాదవ్, మల్లయ్య యాదవ్ గెలమౌని యాదయ్య యాదవ్, గెలమౌని రాములు యాదవ్, రాములు యాదవ్, తిరుమలేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ హాస్పటల్లో పేషంట్లకి పండ్ల పంపిణీ, అన్నం వితరణ

**నల్లగొండ,ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య):** న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం పోచంపల్లి గ్రామం చెందిన గుండ్ల ఎల్లేష్- కరుణ కుమారుడు గుండ్ల ప్రదీప్ పుట్టిన రోజు సందర్భంగా నల్లగొండ జిల్లా గవర్నమెంట్ హాస్పటల్లో




పేషంట్లకి పండ్ల పంపిణీ, అన్నం వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కంబాల శివలీల మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు పుట్టిన రోజులకు పెళ్లిరోజులకు అన్నసంతర్పణ, తదితర సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో పగడోజు వేణుగోపాల చారి గుండ్ల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగిళ్ళ జంగయ్య మృతి బాధాకరం

### బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య):** చందంపేట మండలం పొలేపల్లి గ్రామ పంచాయతీ వర్కర్ నాగిళ్ళ జంగయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం పొలేపల్లి గ్రామంలో జంగయ్య మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మృతి పట్ల



ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కేతావత్ శంకర్ నాయక్,రమావత్ మోహన్ కృష్ణ,రమావత్ తులిసిరం,రమావత్ రమేష్,నాగిళ్ళ మహేష్, పెద్దలు, అందుగుల సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి: సిఐటియు

**నల్లగొండ,ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య):** భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న 50 సంవత్సరాలు నిండిన కార్మికులందరికీ కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య భవన్లో రాడ్ బైండింగ్ బ్యాచ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిర్మాణ రంగంలో 18 రకాల కార్మికులు పనిచేస్తున్నారని వారికి ప్రభుత్వం అనేక సంవత్సరాల కార్మికుల పోరాట ఫలితంగా ఏర్పాటుచేసిన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు రావలసిన సంక్షేమ పథకాలు అందించడంలో అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు. లేబర్ ఆఫీసులో అధికారులు ఉద్యోగుల పోస్టులు ఖాళీలు ఉండడం ద్వారా కార్మికులకు అందవలసిన సంక్షేమ పథకాలు సకాలంలో అందడం లేదని అన్నారు.

వెంటనే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు సంక్షేమ బోర్డు ద్వారా 50 సంవత్సరాలు నిండిన కార్మికులందరికీ నెలకు 9000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రమాద బీమా ఆరు




లక్షల నుండి పది లక్షలకు పెంచాలని, వివాహ ప్రసూతి కానుకలు 30 వేల నుండి లక్ష రూపాయలకు పెంచాలని, డిమాండ్ చేశారు. కార్మికుల పిల్లల విద్యాభివృద్ధి కోసం స్కాలర్షిప్లు ఇవ్వాలని, కార్మికులకు బైకులు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. బ్యాచ్ వర్కర్ల కూలి రేట్లు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచుకోవడానికి సంఘటితంగా ఏర్పడి యూనియన్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు తాడోజు నాగాచారి, రాజు, కార్యదర్శి కారం స్వామి, కోశాధికారి సింగం పిచ్చయ్య ఉపాధ్యక్షులు తిరుపారి సైదులు, సహాయ కార్యదర్శి మేడిశెట్టి సతీష్ కార్యవర్గ సభ్యులు కత్తుల శంకర్ కొత్తపెల్లి గోవిందు సతీష్ దొరేపల్లి సైదులు చింత అనిల్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సలివోజు సైదాచారి, అద్దంకి నరసింహ, ఎస్కే మదర్, నాగేంద్ర చారి, మహమ్మద్, రాజేష్, కత్తుల అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి వర్ధంతి

**నల్లగొండ,ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య):**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, నాటి భూస్వాములను నిజాం రజాకారులను తరిమిన మహావీరుడు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి అని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ అని అన్నారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య భవన్లో కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ, ప్రజల కోసం అనేక ఆటుపోట్లు నిర్బంధాలను అధిగమించి పీడిత ప్రజల పక్షాన నిలిచి మహోత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సముచిత పాత్రను పోషించారు అన్నారు.

విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు మెలకువగా చాకచక్యంగా వ్యవహరించడంలో బహు నేర్పరి. ఐలమ్మ భూ పోరాటం, దొడ్డి కొమురయ్య నేలకొరిగిన ఉదాంతం నుంచి కృష్ణమూర్తి గారి




కార్యాచరణ ముమ్మురమైందని వారన్నారు. బాంచన్ దొర కాల్మొక్త అనే బక్కచిక్కిన పేదలతో బంధుకులు పట్టించి దొరలను, జాగిందారలను తరిమి కొట్టి దున్నేవాడికి భూమిని పంచి వేలాది గ్రామాల ప్రజలను విముక్తి చేసి, కూలి పోరాటాలకు నాయకత్వం వహించి గ్రామీణ పేదలకు వ్యవసాయ కూలీలకు అండగా నిలిచారని వారన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం పనిచేస్తుందని దేశాన్ని కార్పోరేట్ శక్తులకు దారదత్వం చేస్తుందన్నారు, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తూ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్నినీరుగారుస్తుందన్నారు. ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించి 600 రూపా యలు కూలివ్వాలన్నారు. నేటితరనికి కృష్ణమూర్తి జీవితం ఆదర్శమని. వారు నడిచిన పోరుబాటలో ప్రజలను చైతన్యం చేస్తూ కష్టజీవుల రాజ్య స్థాపన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మినారాయణ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మన్నెం భిక్షం, మండల అధ్యక్షుడు కట్ట అంజయ్య ,పట్టణ ఉపాధ్యక్షులు తెలకపల్లి శ్రీను, విజయ్ మధు శంకర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికంగా ఉన్నవారు నిరుపేదలను ఆదుకోండి

### - మున్సిపల్ కమిషనర్ మల్లేశం

### గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

**నల్లగొండ,ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య):**
రెండు సంవత్సరములు వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గత సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శుక్రవారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థలలో 20వ నెల సరుకుల పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమమంలో ముఖ్య అతిథులుగా చండూరు మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశంలు హాజరై వారు మాట్లాడుతూ, నాలుగు పైసలు సంపాదిస్తే అయినవారిని మర్చిపోతున్న నేటి రోజుల్లో తన కండ్ల ముందు పేదరికంతో అల్లాడుతున్న వారికి ఆసరాగా




ఉండాలన్న ధ్యేయంతో డాక్టర్ కోడి శ్రీనివాసులు స్థాపించిన గాంధీజీ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు. మానవసేవయే మాధవ సేవ అని నిరుపేదలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్లు అని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ ఇంకా ఎక్కువ మందికి



సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని, రాబోయే రోజుల్లో ఈ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు పేద ప్రజలకు అందాలని ఆశించారు. కోడి శ్రీనివాసులును ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఆర్థికంగా ఉన్న మరికొంతమంది ముందుకు వచ్చి నిరుపేదలను ఆదుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, మున్సిపాలిటీ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ అరవింద రెడ్డి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ భార్గవ్ , పులిపాటి రాధిక, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇళ్లస్థలాలు ఇవ్వాలి

### - ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి

**దేవరకొండ, ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య):**
భవన నిర్మాణ కార్మికుల చందంపేట మండలం కమిటీ సమావేశం అందుగుల సైదులు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో నిర్మాణ రంగాల్లో సుమారుగా ఏడు కోట్ల మంది కార్మికులు పనిచేస్తున్నారని ఏఐటి యుసి ఆధ్వర్యంలో పోరాడి సంక్షేమ బోర్డును తీసుకురావడం జరిగిందని సంక్షేమ బోర్డులో దళారీ వ్యవస్థను అరికట్టాలని పెండింగ్లో ఉన్న వాటిని వెంటనే పరిష్కరించి కార్మికులకు పెళ్ళికానుక మ్యారేజ్ గిఫ్ట్ విడుదల చేయాలని అదేవిధంగా యాక్సిడెంట్ డెత్ 10 లక్షల కు పెంచాలని సాధారణ మరణానికి మూడు లక్షలు ఇవ్వాలని కార్మికుల అడ్డాల వద్ద షెల్టర్ల కనీస వసతులు ఏర్పాటు చేయాలని భవనిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు ఇంటి స్థలము మంజూరు చేయాలని వారి పిల్లలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలని 60 సంవత్సరాల నిండిన భవనిర్మాణ కార్మికులకు నెలకు పదివేల పించను ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మొగిళ్ల వెంగలయ్య ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు అలముని మల్లయ్య కొమర సైదులు అందుగుల సైదులు మాతాంగి వెంకటయ్య మాడుగుల




నరసింహ భయ్యా మల్లయ్య కొండల్ వెంకటేష్ బాణావత్ బిచ్చు కృష్ణయ్య కొండపల్లి వెంకటయ్య ఎల్లయ్య ఆర్య లక్ష్మయ్య శ్రీను మహేష్ తదితరులు పాల్గొన్నారు సమావేశ అనంతరం మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షునిగా అందుగుల సైదులు కార్యదర్శిగా మాతంగి వెంకటయ్య 15 మంది మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది




# ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### - తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

**నల్లగొండ,ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య):**
పేద ప్రజలకు ఆహార భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యంతో పాటు, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులను మంజూరు చేసిందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రంలోని సిఎంఆర్ ఫంక్షన్ హాల్లో లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నదని, అంతేకాక రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తున్నదని ,గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో రేషన్ కార్డులు ఇవ్వలేదని,తమ ప్రభుత్వం నీరుపేదలకు నూతన రేషన్ కార్డులు ఇస్తున్నదని చెప్పారు. శాలిగౌరారం మండలంలో ఇప్పటివరకు కొత్తగా 2017 రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా, 9806 మంది సభ్యులను రేషన్ కార్డులలో చేర్చినట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి మాట్లాడారు. శాలిగౌరారం తహసిల్దార్, ఎంపీడీవో, ప్రజా ప్రతినిధులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.




# కొండమల్లేపల్లి ఏ.పి.యం బొడ్డు శ్రీనివాస్‌కి ఆత్మీయ వీడ్కోలు సమావేశం

**దేవరకొండ, ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య):**
కొండమల్లేపల్లి మండల ఏ.పీ.యం బొడ్డు శ్రీనివాస్ బదిలీపై కొండమల్లేపల్లి నుండి నల్లగొండ డి ఆర్ డి ఓ కు బదిలీపై వెళ్లిన ఆయన స్థానంలో చందంపేట మండలం నుండి వడ్లమల్ల యాదయ్య కొండమల్లేపల్లి ఏ.పీ.యం గా విధుల్లో చేరడం జరిగింది. విధుల్లో చేరిన ఏ. పి .యం యాదయ్యకు స్వాగతం పలుకుతూ బదిలీపై వెళుతున్న బొడ్డు శ్రీనివాస్ కు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య సిసిఎస్, ఎంఎస్, సి ఓ, ఎం ఎస్, ఎ సిసి, వివో ఎస్, తదితరులు పాల్గొనడం జరిగింది.








## వేమనపల్లిలో బీజేపీ మండల స్థాయి ఎంపీటీసీ ఎన్నికల కార్యశాల

చెన్నూర్, ఆగష్టు 01(వార్త వేదిక సూర్య):
వేమనపల్లి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరుగనున్న నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, భారతీయ జనతా పార్టీ వేమనపల్లి మండల అధ్యక్షులు ఏట మధుకర్ అధ్యక్షతన నిర్వహించిన, బీజేపీ మండల స్థాయి ఎంపీటీసీ ఎన్నికల కార్యశాల నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల సంరచన ప్రభారీ, జిల్లా ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కోడి రమేష్ పాల్గొన్నారు, బీజేపీ శ్రేణులతో కలిసి రమేష్ ని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో బీజేపీ బలంగా ఉందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి వార్డు స్థాయి, గ్రామ స్థాయి, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థాయిలో అనుసరించాల్సిన విధి విధానాలపై నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన సిద్ధంగా ఉండాలని, మండలంలోని ప్రతి గ్రామపంచాయితీలో ఉన్న సమస్యలపై పోరాడాలని, ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లోనూ బీజేపీ బలమైన శక్తిగా అవతరించిందని, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరుగుతుందన్న విషయాన్ని మరింత బలంగా మనం ప్రజల్లోకి తీసుకొని పోవాలని, ఇక ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు, ఆరు గ్యారంటీల వైఫల్యాలను ప్రజల్లో ప్రచారం చేయాలని మాట్లాడారు. మీ గ్రామాల్లో నెలకొన్నటువంటి సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు ఎనుముల వెంకటేష్, కొప్పుల చరణ్ రాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మడే శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు ముల్కల సత్యనారాయణ, నౌనూరి రమేష్ గౌడ్, నగోష పోచన్న, బిజేవైఎం అధ్యక్షులు కంపెల అజయ్ కుమార్, జుమ్మిడే వెంకటేష్, బీజేపీ నాయకులు కొప్పుల మధునయ్య, సీపెల్లి కిషోర్, కోయిల స్వామి, కుబిడే అంజన్న, గొండే రాజన్న, కొత్తూరి పోచయ్య, మడే సమ్మయ్య, ఎల్కరి శేఖర్, ఎల్కరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఉప వర్గీకరణ రోస్టర్ విధానమును పున సమీక్షించాలి

- మాల మహానాడు డిమాండ్

చౌటుప్పల్, ఆగష్టు 01(వార్త వేదిక సూర్య):
ఎస్సీ ఉప వర్గీకరణ రోస్టర్ విధానమును పున సమీక్షించాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ ఉప వర్గీకరణ చేసుకోవచ్చంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజును విద్రోహ దినంగా పాటిస్తూ శుక్రవారం మాల మహానాడు రాష్ట్ర



కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి ఆర్డీవో కార్యాలయం అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ ఎస్సీ ఉప వర్గీకరణ రోస్టర్ విధానంతో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ జీవో రాకముందు ఇచ్చిన అడ్మిషన్ నోటిఫికేషన్, ఉద్యోగ నోటిఫికేషన్ లలో వర్గీకరణ అమలు చేయరాదని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. చౌటుప్పల్ మండలంలో రాజీవ్ యువ వికాసం పథకంలో మాలలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఎడ్ల లింగస్వామి, సంగం నరసింహ, జువ్వి రఘుపతి, దౌడీ యాదగిరి, ఆవుల గణేష్, తగరం వెంకటేశం, యనమల నాగరాజు, జువ్వి శివ, సాతిరి భానుచందర్, ఆవుల గణేష్, కట్ట శంకర్, మనే కుమార్, గోలి స్వామి, మాద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిట్టల శ్రీనివాస్ ఆశయాలు సాధిద్దాం..

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య

రామన్నపేట, ఆగస్టు 01(వార్తా వేదిక సూర్య):
రామన్నపేట మండలంలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసే పోరాటాల్లో పిట్టల శ్రీనివాస్ వన్నెతెగ్గని పాత్ర వహించారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. శుక్రవారం సిపిఎం మాజీ మండల కమిటీ సభ్యుడు పిట్టల శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి స్మారక స్థూపం వద్ద నివాళులర్పించి అనంతరం సుభాష్ సెంటర్లో చిత్ర పటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివైఎఫ్ఐ నాయకుడిగా ఎదిగి మండలంలో సిపిఎం చేసే అనేక ప్రజా పోరాటాల్లో ముందుండి నడిచాడని అన్నారు. క్రమశిక్షణ, కార్యదీక్షతో నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు కార్యకర్తగా



చివరిదాకా నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశాడన్నారు. టైలర్ వృత్తి చేస్తూ టైలర్ల సమస్యపై అనేక కార్యక్రమాలు నిర్వహించి వ్యవసాయ కార్మికులు,మత్స్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాడన్నారు. పిట్టల శ్రీనివాస్ లేని లోటు ప్రజా తంత్ర్య పోరాటాల్లో కనబడుతుందని తన ఆశయ సాధన కోసం సిపిఎం కార్యకర్తలు కంకణబద్ధులై కదలాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు, మత్స్య సొసైటీ అధ్యక్షుడు కందుల హనుమంతు, జిల్లా కమిటీ సభ్యుడు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, గాదె నరేందర్,గొరిగే సోములు,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, నాగటి ఉపేందర్,ఎండి రషీద్, తొలుపునూరి శ్రీనివాస్, వేముల సైదులు, మేడి గణేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, నీల అయిలయ్య, పాల్వంచ జగతయ్య, పల్లె సత్యం,పులి బిక్షం, గొరిగే మల్లేష్,మెట్టు శ్రవణ్, శానగొండ రాము,రసాల రమేష్, శానకొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్, కుటుంబ సభ్యులు పిట్టల పద్మ మల్లేశం,దేవసరి శ్వేత రాజు తదితరులు పాల్గొన్నారు.

### చిలివేరు లింగస్వామి కుటుంబానికి పదివేల రూపాయలను ఆర్థిక సహాయం చేసిన

# రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త శ్రీవోజ్ హనుమంతు చారి

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 01(వార్తా వేదిక సూర్య):
మండలంలోని సర్వేల గ్రామపంచాయతీ చెందిన చిలివేరు లింగస్వామి గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఇటీవల మరణించడం జరిగింది . అతని కుటుంబం ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడానికి నేనున్నాను అంటూ ముందుకు వచ్చిన వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించి వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకున్న శ్రీవోజు హనుమంతచారి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి నారు. ధైర్యం కోల్పోకుండా ఉండాలని ధైర్యం చెప్పారు. వారి యొక్క కుమారుడు చదువుకు తన వంతు సహాయం చేస్తానని తెలిపారు. గ్రామంలో ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న వారికి అండగా ఉంటూ వారి యొక్క సమస్యలను తెలుసుకుంటూ వారి సమస్యలను పరిష్కరించిన కోసం ప్రయత్నం చేసి అండగా ఉంటానన్నారు. గ్రామంలో జరిగేటువంటి దేవాలయ నిర్మాణానికి గాని పండగలకు గాని పాఠశాలల అభివృద్ధి గాని విద్యార్థులు పాఠశాలలకు మొదటి ర్యాంకుతో మార్కులు తెచ్చుకున్న వారికి ప్రోత్సాహక బహుమతి ఇస్తూ .అభివృద్ధి కోసం అనునిత్యం కృషి చేసి గ్రామానికి అండగా ఉంటానని తెలిపారు

సర్వేలు గ్రామంలో పుట్టినందుకు పేద ప్రజలకు ఆదుకుని అవకాశం కల్పించిన ఆ దేవునికి గ్రామ ప్రజలందరికీ హృదయ



పూర్వకంగా వారికి అండదండలతో అభివృద్ధి పరిచేందుకు శక్తివంతం లేకుండా కృషి చేశాను తెలిపారు

ప్రతి మనిషికి దేవుడు ఏదో కల రూపకంగా ఇస్తాడు కానీ అమలు పరచడంలో కొంతమంది చేయలేక పోతారు దేవుడిచ్చిన వరం నాకు పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా తనకు వచ్చిన ఆదాయంలో పేద ప్రజలకు పంచడం ద్వారా ఆనందంగా ఉందన్నారు.గ్రామ ప్రజలు స్థానిక సంస్థ ఎలక్షన్లలో కోరుకుంటే సర్పంచ్ గా పోటీ చేసి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తూ జిల్లాలోని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్ది నిరుపేద సమస్యలా అంటూ ఉండకుండా పనిచేస్తానని తెలిపారు కేవలం గ్రామ అభివృద్ధి కోసమే పాటు పడతానని ఎటువంటి రాజకీయాలకు తలగకుండా పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రయత్నిస్తూ గ్రామాన్ని గ్రామ సపరిపాలనాన్ని అందించడానికి ముందుకొస్తున్నాను ఈ కార్యక్రమంలో. బి.యస్.పి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి కత్తుల పరమేష్ మాట్లాడుతూ మన ఊరి బిడ్డ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అత్యున్నత స్థానంలో నిలిచి మన గ్రామానికి అభివృద్ధి కోసం ముందుకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనునిత్యం అండగా ఉంటూ వారి యొక్క సమస్యలను పరిష్కరించడం కోసం రావడం అదృష్టంగా భావిస్తున్నాం గ్రామానికి మంచి చేసేటువంటి మనసున్న వ్యక్తులు ఏది ఆశించకుండా ముందుకొచ్చిన వారే గొప్ప మనసున్న వారని అన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణ బిక్షం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల యాజమాన్యం.. నిర్లక్ష్యం..

### పాఠశాల నుండి తప్పించుకున్న విద్యార్థి...

### పట్టుకుని పాఠశాలకు అప్పగించిన స్థానికులు...

మోత్కూరు, ఆగస్టు 01(వార్తా వేదిక సూర్య):
మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ఎస్ .సి గురుకుల బాలుర గురుకుల పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలానికి చెందిన విద్యార్థి దీక్షిత్ శుక్రవారం నాడు ఇంటర్వెల్ ( మూత్రశాల ) విరామ సమయంలో పాఠశాల నుండి తప్పించుకుని తన ఇంటికి వెళ్ళడానికి మోత్కూరు మున్సిపల్ గల్లీల నుండి వచ్చి శ్రీకాంత్ చౌరస్తా (చెరువుకట్ట దగ్గర) లయ సెలూన్ దుకాణంకు చేరుకున్నాడు.ఏడుస్తూ వచ్చిన విద్యార్థిని సెలూన్ దుకాణంలో ఉన్న స్థానికులు గమనించి ఆరా తీశారు.పాఠశాల నుండి తప్పించుకుని వస్తున్నానని,మీ ఫోన్ ఇవ్వండి అంకుల్ మా అమ్మ నాన్నకు ఫోన్ చేసుకుంటానని చెప్పగా,ఫోన్ ఇచ్చి ఆ విద్యార్థిని మాటల్లో పెట్టి పాఠశాలకు సమాచారం ఇచ్చారు. పాఠశాలకు సమాచారం ఇచ్చిన విషయం తెలుసుకున్న విద్యార్థి



మళ్ళీ తప్పించుకోవడానికి ప్రయత్నించగా సెలూన్ దుకాణం లో వున్న గ్రంథాలయ మాజీ చైర్మన్ కోమటి మత్స్య గిరి, యూ.పీ.ఎస్ మాజీ చైర్మన్ దండ్ల కళ్యాణ్, చీటూరి భిక్షపతి ,అన్నందాసు వినయ్, సంజీవ లు విద్యార్థిని గ్రంథాలయం వద్ద పట్టుకుని సెలూన్ దుకాణంకు తీసుకొచ్చి కౌన్సిలింగ్ ఇచ్చి మంచి నీటిని తాగించి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు.పాఠశాలకు ఇచ్చిన సమాచారంతో ఆలస్యంగా వచ్చిన ఉపాధ్యాయులకు విద్యార్థి..నీ అప్పగించారు. పాఠశాల నుంచి విద్యార్థులు తప్పించుకుంటూ తిరుగుతుంటే ఇంతటి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గురుకుల పాఠశాల యాజమాన్యం తీరు"పై సర్వత్రా విమర్శలు వినిపిస్తు న్నాయి. గురుకుల పాఠశాలలో చదువుకుంటే తమ విద్యార్థులు ఎంతో ఎదుగతారని పాఠశాలకు ఎంతో దూరం నుంచి పంపిస్తే విద్యార్థులను బయటికి రాకుండా చర్యలు తీసుకోవాల్సిన గురు కుల పాఠశాల యాజమాన్యం విద్యార్థులను బయటికి రావడానికి ఇలా నిర్లక్ష్యం వదిలి వేసిన ఆ పాఠశాల యాజమాన్యం పై తక్ష ణమే ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## సి.ఎం.ఆర్.ఎఫ్.చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేసిన కాంగ్రెస్ నాయకులు

మోత్కూరు, ఆగస్టు 01(వార్తా వేదిక సూర్య):
ఇటీవల వివిధ అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ముఖ్యమంత్రి సహాయనిధి (సి.ఎం ఆర్.ఎఫ్.) నిధుల కొరకు బాధిత కుటుంబాల సభ్యులు దరఖాస్తులు చేయగా యాదాద్రి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యులు మందుల సామేల్



సహకారం తో 2,89,000/- వేల విలువైన తొమ్మిది చెక్కులను శుక్రవారం నాడు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, లబ్ధిదారులకు అందించారు. సీ.ఎం.ఆర్.ఎఫ్ .వివిధ గ్రామాల లబ్ధిదారులు అందుకున్న వారిలో దూదిపాల భాస్కర్ రెడ్డి 60,000, రూపాయలు, తొడుపునూరి బిక్షం 26000 రూ.., పలుసం మల్లమ్మ 12000 రూ ..దూదిపాల భాస్కర్ రెడ్డి 16000 రూ.., వెంపల అనసూయ 48000 రూ..., తాడూరి అలియామ్మ 26,000 రూ.., బీసు వెంకటేష్ 24000 రూ....తీగల కొమురయ్య 60000 రూ.., జిట్ట రాములమ్మ 17000 వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు తండ సత్తయ్య,చేతరాశీ వీరస్వామి,తీగల నర్సింహ్మా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు జినుకల కనకయ్య బుషిపాక రమేష్,మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల గనగాని నర్సింహ్మా, ,సుదగాని యాదగిరి గౌడ్,, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి, కారుపోతుల వెంకన్న గౌడ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెంట నగేష్,బుజిలపురం గ్రామశాఖ అధ్యక్షుడు ఆకుల రవి ఏ.ఎం ఎం. సి.డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఎన్. ఎస్.యు.ఐ. మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరసానిపల్లి సందీప్, గడ్డం లక్ష్మయ్య,వల్రె వెంకటయ్య, బసాని రవి,పంతులు మహేష్ తీగల వినోద్, పల్లె ,పసునూరి సత్తిరెడ్డి,కసగాని నర్సింహ్మా, ,చింతల కృష్ణ రెడ్డి భూపతి బుచ్చిరాములు, సోమ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల మహాగర్జనను విజయవంతం చేయాలి

### ఎమ్మార్పీఎస్ నేత లింగస్వామి మాదిగ

చౌటుప్పల్, ఆగష్టు 01(వార్త వేదిక సూర్య):
వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన హైదరాబాదు లోని ఎల్ బి స్టేడియంలో నిర్వహించే వికలాంగుల మహా గర్జన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ కోరారు.
చౌటుప్పల్ మార్కెట్ యార్డ్ లో శుక్రవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్, వికలాంగుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లింగస్వామి మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలని, ఎన్నికల హామీ



ప్రకారం వికలాంగుల పెన్షన్ రూ. 6వేలు, ఇతర ఆసరా పెన్షన్లు రూ. 4వేలు, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు రూ. 15వేలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈ నేల 13న హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో నిర్వహించే మహా గర్జనకు లక్షలాదిమంది వృద్ధులు, వికలాంగులు, తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు చీమకడ్ల శ్రీనివాస్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతం మాదిగ, తాళ్లసింగారం గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కిరణ్ మాదిగ, కోయలగూడెం వెంకటేష్ లు పాల్గొన్నారు.

## నన్స్ అరెస్ట్‌పై కొనసాగుతున్న ఆందోళన

న్యూఢిల్లీ,ఆగస్ట్1(వార్త వేదిక సూర్య): ఛత్తీస్‌గఢ్‌లో కేరళ నన్స్ అరెస్ట్ వ్యవహారం దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అవుతోంది. దుర్గ్ రైల్వేస్టేషన్‌లో జులై 25న కేరళకు చెందిన ఇద్దరు నన్స్ సిస్టర్ ప్రీతి మేరీ, సిస్టర్ వందన ఫ్రాన్సిస్‌ను ఛత్తీస్‌గఢ్ పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. మానవ అక్రమ రవాణా, బలవంతపు మతమార్పిడి ఆరోపణలపై ఈ అరెస్టులు జరిగాయి. అయితే, ఈ ఘటన ఇప్పుడు దేశ రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చనీయాంశమైంది. పార్లమెంటు- వెలుపల సైతం కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ సహా పులువురు రాజకీయ నేతలు ప్లకార్డులు చేతబట్టి నిరసనలకు దిగారు. అటు-, కేరళ వ్యాప్తంగా క్రిస్టియన్ వర్గాలు నిరసన ప్రదర్శనలు చేస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో అరెస్టు చేసిన ఇద్దరు కేరళ నన్స్ లను వెంటనే విడుదల చేసేలా జోక్యం చేసుకోవాలని కోరుతూ డీఎంకే ఎంపీ విల్సన్ .. కేంద్ర మంత్రులు అమిత్ షా, కిరణ్ రిజిజుకు లేఖ రాశారు. కాగా, ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ రైల్వేస్టేషన్ సమీపంలో ముగ్గురు గిరిజన యువతులతో కలిసి ప్రయాణిస్తున్న నన్స్‌ను బజరంగ్ దళ్ సభ్యులు అడ్డుకున్నారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని, మతమార్పిడి చేస్తున్నారని నన్స్ మీద బజరంగ్ దళ్ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వీరిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, సదరు యువతులు స్వచ్ఛందంగా ఉద్యోగ అవకాశాల కోసం ఆగ్రా వెళ్తున్నారని, వారి దగ్గర చెల్లుబాటు- అయ్యే డాక్యుమెంట్లు- కూడా ఉన్నాయని నన్స్ వాదించారు. అయినప్పటికీ, ఈ ఆరోపణల ఆధారంగా నన్స్‌ను అరెస్టు చేసి దుర్గ్ సెంట్రల్ జైలులో ఉంచారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
02, ఆగస్టు 2025



# సినీ వార్తలు



## ఆర్.పి. పట్నాయక్ హనుమాన్ చాలీసా

టెక్సాస్ స్టేట్ డల్లాస్ నగరంలో ఉన్న అమెరికాలోనే అతిపెద్ద హనుమాన్ టెంపుల్ మెక్కినీలో శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి సువర్ణ హస్తాలతో ఆర్.పి. పట్నాయక్ స్వీయ సంగీత దర్శకత్వంలో పాడిన హనుమాన్ చాలీసా విడుదల జరిగింది. శ్రీ గోస్వామి తులసీదాసు 16వ శతాబ్దంలో అవధి భాషలో రచించిన ఈ హనుమాన్ చాలీసా, తెలుగు, తమిళ్, కన్నడ, ,హిందీ మరియు ఇంగ్లీష్ భాషలలో ఆయా భాషలవారు చదువుకుంటూ పాడుకునేలా వీడియో రూపొందించటం జరిగింది అని దీని కార్యనిర్వహక నిర్మాత రఘురామ్ బొలిశెట్టి తెలియజేశారు. హనుమంతుని అపార శక్తి గురించి వర్ణించే ఈ హనుమాన్ చాలీసా వినేటప్పుడు ఒక అద్భుతమైన అనుభూతి ఖచ్చితంగా కలుగుతుందని దీనిని రూపొందించిన ఆర్.పి. పట్నాయక్ అన్నారు. శ్రీ గణపతి సచ్చిదానంద వారు విని ఇది నేటి యువతకు బాగా చేరువవుతుందని తన అభిప్రాయాన్ని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో హనుమాన్ టెంపుల్ ఫౌండర్ శ్రీ ప్రకాష్ రావు గారు కూడా పాల్గొన్నారు. ఇది ఆర్.పి. పట్నాయక్ తన స్వీయ యూట్యూబ్ ఛానెల్ లో విడుదల అయ్యింది.

## 'బన్ బటర్ జామ్' టీజర్

రాజు జెయమోహన్, ఆధ్య ప్రసాద్, భవ్య త్రిఖ హీరో హీరోయిన్లుగా రాఘవ్ మిర్‌దత్ దర్శకత్వంలో.. సురేష్ సుబ్రమణియన్ సమర్పకుడిగా రెయిన్ ఆఫ్ ఎరోస్, సురేష్ సుబ్రమణియన్ నిర్మించిన ఫన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'బన్ బటర్ జామ్' ఔట్ అండ్ ఔట్ కామెడీ గా తమిళ లో రిలీజ్ అయ్యి సూపర్ హిట్ అయ్యింది. ఈ మూవీని తెలుగులో ఆగస్టు 8న శ్రీ విఘ్నేశ్వర ఎంటైన్మెంట్స్ బ్యానర్ పైన సిహెచ్ సతీష్ కుమార్ ఆగస్ట్ 8న గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం టీజర్‌ను టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు మెహర్ రమేష్ విడుదల చేసి సినిమా పెద్ద సక్సెస్ కావాలని చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలియజేశారు.

'బన్ బటర్ జామ్' టీజర్‌ను గమనిస్తే తల్లిదండ్రులైన చార్లి, శరణ్య పొన్ వనన్ తమ కొడుకు గొప్పతనం గురించి మరొకరితో ఫోన్‌లో చెబుతుంటారు. మరో వైపు హీరో క్యారెక్టర్‌ను ఫన్నీగా ప్రజెంట్ చేశారు. అలాగే హీరో, హీరోయిన్ మధ్య లవ్ ట్రాక్‌ను కూడా ఎంటర్‌టైనింగ్ వేలోనే చూపించటం కొస మెరుపు. సునిశితమైన ఎమోషన్, అన్‌స్టాపబుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో మూవీ ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టమవుతోంది.

రాఘవ్ మిర్‌దత్ ఫన్నీగా సినిమాను తెరకెక్కించిన తీరు, నివాస్ కె.ప్రసన్న సంగీతం, బాబు కుమార్ సినిమాటోగ్రఫీతో పాటు ప్రొడక్షన్ వేల్యూస్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఆగస్ట్ 8న రిలీజ్ కాబోతున్న ఈ సినిమాను తెలుగులో విఘ్నేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై



సి.హెచ్.సతీష్ కుమార్ విడుదల చేస్తున్నారు.

## బాలీవుడ్ భామతో స్పెషల్ సాంగ్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న మోస్ట్ అవెయిటెడ్ సినిమా విశ్వంభర. బింబిసార ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాపై ముందు చాలానే అంచనాలున్నాయి. సోషియో ఫాంటసీ డ్రామాగా తెరకెక్కుతున్న సినిమా కావడంతో విశ్వంభరతో చిరూ మరోసారి హిట్ అందుకోవడం పక్కా అనుకున్నారంతా. కానీ మధ్యలో వచ్చిన టీజర్ వారి ఆశలపై నీళ్లు చల్లింది. వీఎఫ్ఎక్స్‌పై విమర్శలు టీజర్ లోని విజువల్ ఎఫెక్ట్స్ ఆడియన్స్ ను మెప్పించకపోగా చిరాకు తెప్పించాయి. ఇంత నాసిరకం వీఎఫ్ఎక్స్ ఎక్కడా చూడలేదంటూ టీజర్ రిలీజైన సమయంలో విపరీతమైన విమర్శలు రావడంతో మేకర్స్ ఏకంగా ఆ బాధ్యతల్ని మరొకరికి అప్పగించడంతో సినిమా లేటవుతూ వచ్చింది. దీంతో విశ్వంభర కోసం ఆడియన్స్ ఎదురుచూపులు అలానే కొనసాగుతున్నాయి. గ్యాప్ లో సెట్స్ పైకి మెగా157 ఆ పనులు జరుగుతుండటంతో చిరూ ఖాళీగా ఉండటం ఇష్టం లేక అనిల్ రావిపూడితో కలిసి మెగా157ను సెట్స్ పైకి తీసుకెళ్లి దాని షూటింగ్ ను ఎంతో ఫాస్ట్ గా పూర్తి చేస్తున్నారు. అయితే విశ్వంభర వీఎఫ్ఎక్స్ వర్క్స్ ఓ కొలిక్కి వస్తుండటంతో సినిమాకు సంబంధించిన షూటింగ్ ను కూడా పూర్తి చేయాలని భావించి మేకర్స్ పెండింగ్ షూటింగ్ ను కూడా పూర్తి చేశారు. బాలీవుడ్ భామతో స్పెషల్



సాంగ్ బాలీవుడ్ భామ మౌనీ రాయ్‌తో ఓ స్పెషల్ సాంగ్‌తో పాటూ మరికొంత టాకీ పార్ట్ ను కూడా షూట్ చేశారు. గురువారం(జులై 31)తో విశ్వంభరకు సంబంధించిన షూటింగ్ మొత్తం పూర్తవడంతో గుమ్మడికాయ కొట్టేశారని తెలుస్తోంది.



## రెహమానే ఎందుకు?

ఉప్పెనతో తొలి సినిమాతోనే సెన్సేషనల్ హిట్ అందుకున్నాడు డైరెక్టర్ బుచ్చి బాబు. సుకుమార్ శిష్యుడిగా బుచ్చి బాబు వచ్చీ రాగానే ఒక మెమొరబుల్ హిట్ కొట్టాడు. ఉప్పెన కథ, టేకింగ్, ఎమోషన్, మ్యూజిక్ వీటన్నిటితో బుచ్చి బాబు టాలెంట్ ఏంటన్నది ఆడియన్స్ కి అర్థమైంది. ఉప్పెన హిట్ తర్వాత ఈసారి గ్లోబల్ స్టార్ రాం చరణ్ తో సినిమా లాక్ చేసుకున్నాడు బుచ్చి బాబు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ లో పెద్ది అంటూ చాలా పెద్ద ప్లానింగ్ తోనే వస్తున్నారు. ఫస్ట్ షాట్ తోనే సినిమా హై.. పెద్ది నుంచి వచ్చిన ఫస్ట్ షాట్ తోనే సినిమా హై ఇచ్చింది. మెగా ఫ్యాన్స్ కోరుకునే మెగా మాస్ ఎంటర్టైనర్ గా పెద్ది రాబోతుంది. ఐతే ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్షన్ విషయంలో రెహమాన్ ఎంపిక ఆడియన్స్ ని థ్రిల్ చేసింది. బుచ్చి బాబుకి తొలి హిట్ ఇచ్చింది దేవి శ్రీ ప్రసాద్. ఎలాగు సుకుమార్ శిష్యుడు కాబట్టి దేవితో మంచి ర్యాపో ఉంటుంది. రెండో సినిమాకు కూడా డీఎస్పీని తీసుకోవచ్చు కానీ అతన్ని కాదని అకడమీ విన్నర్ రెహమాన్‌ని సెలెక్ట్ చేశాడు. తను తీసే విలేజ్ పొలిటిక్స్, స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ కి రెహమాన్ సంగీతం ఎలా ఊహించాడో కానీ బుచ్చి బాబు అడిగిన దాని కన్నా ఎక్కువ ఇస్తున్నాడని పెద్ది ఫస్ట్ షాట్ తోనే అర్థమైంది. శంకర్ డైరెక్షన్ లో చేసిన గేం ఛేంజర్ కి థమన్ మ్యూజిక్ ఇచ్చాడు. ఆ సినిమాకు ఇవ్వాల్సిన రెహమాన్ పెద్ది మ్యూజిక్ ఇస్తున్నాడు. రెహమాన్ మ్యూజిక్ గురించి డౌట్.. పెద్ది మ్యూజిక్ ఒక పెద్ద ఛాలెంజ్ అనే చెప్పాలి. సినిమా అంతా రా అండ్ రస్టిక్ గా ఉండబోతుంది. రెహమాన్ మ్యూజిక్ గురించి డౌట్ పడే ఛాన్స్ ఉండదు. బుచ్చి బాబు ఎంత వరకు అతని నుంచి రాబడతాడు అన్నది చూడాలి. పెద్ది సినిమాలో రాం చరణ్ తో జాన్వి కపూర్ హీరోయిన్ గా నటిస్తుంది. రెహమాన్ మ్యూజిక్ పట్ల బుచ్చి బాబు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాడ. ఈ సినిమాను 2026 మార్చి 28న రిలీజ్ అనుకున్నారు. అదే తేదీన నాని ప్యారడైజ్ కూడా రిలీజ్ చేస్తున్నారు.

# స్పోర్ట్స్ | SPORTS

## 224 పరుగులకు ఆలౌటైన టీమిండియా

### అర్ధ సెంచరీతో ఆదుకున్న కరుణ్ నాయర్

### 5/33తో రాణించిన గస్ అట్కిన్సన్ ఫైఫర్

ఇంగ్లాండోతో జరుగుతున్న ఆఖరిదైన ఐదో టెస్టులో టీమిండియా ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. సవాలు విసిరే ఈ పిచ్‌పై శుక్రవారం రెండో రోజు ఆట ప్రారంభమైన కాసేపటికే తొలి ఇన్నింగ్స్ లో 69.4 ఓవర్లలో 224పరుగులకు ఆలౌటైంది. వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్ అర్ధ సెంచరీ (109 బంతుల్లో 57, 8 ఫోర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇంగ్లీష్ బౌలర్లలో గస్ అట్కిన్సన్ ఫైఫర్ (5/33)తో సత్తా చాటాడు. ఈ మ్యాచ్ లోనే చోటులో దక్కించుకున్న కరుణ్.. జట్టులో ఏకైక ఫిఫ్టీతో తన స్థానానికి న్యాయం చేశాడు. మరోవైపు ఈ మ్యాచ్ కు గాయం కారణంగా క్రిస్ వోక్స్ దూరమయ్యాడు. టెయిలెండర్లు త్వరగా ఔటయ్యే బలహీనతను టీమిండియా మరోసారి ప్రదర్శించింది. శుక్రవారం రెండోరోజు ఉదయం 204/6 తో తొలి ఇన్నింగ్స్ ను కొనసాగించిన భారత్ మరో 20 పరుగులు జోడించి మిగతా నాలుగు వికెట్లను కోల్పోయింది. 218 పరుగుల వద్ద కరుణ్ ను జోష్ టంగ్ ఎల్బీగా ఔట్ చేశాడు. ఆ తర్వాత గస్ అట్కిన్సన్ త్వరగా మూడు వికెట్లను తీసి, ఫైఫర్ ను నమోదు చేశాడు. వరుసగా వాషింగ్టన్ సుందర్ (26), మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ లను డకౌట్ చేశాడు. దీంతో ఓ మాదిరి స్కోరుకే టీమిండియా పరిమితమైంది. ఈ వికెట్ పై 280 పరుగుల యావరేజీ స్కోరు కాగా, టీమిండియా ఆ మార్కును దాటలేక పోయింది. ఇక ఈ మ్యాచ్‌లో బౌలింగ్ లైనప్‌లో ముగ్గురు పేసర్లతోనే బరిలోకి దిగింది. మహ్మద్ సిరాజ్ వరుసగా సిరీస్ లో ఐదో టెస్టు ఆడుతుండగా, ప్రసిధ్, ఆకాశ్ దీప్ రీ ఎంట్రీ ఇచ్చారు. కేవలం ముగ్గురు పేసర్లతోనే బరిలోకి దిగుతుండటంతో



వీలైనంత త్వరగా వికెట్లను తీయాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. ఇక ఈ మ్యాచ్ లో ఇరుజట్లు నాలుగేసి మార్పులతో బరిలోకి దిగిన సంగతి తెలిసిందే. రిషభ్ పంత్, శార్దూల్ ఠాకూర్, అన్షుల్ కాంబోజ్, జస్ ప్రీత్ బుమ్రా ల స్తానాల్లో ధ్రువ్ జురెల్, కరుణ్ నాయర్, ప్రసిధ్, ఆకాశ్ దీప్ బరిలోకి దిగుతున్నారు. ఇక ఇంగ్లాండ్ జట్టులో కెప్టెన్ బెన్ స్టోక్స్, జోఫ్రా ఆర్చర్, బ్రైడెన్ కార్స్, లియామ్ డాసన్ లు ఈ మ్యాచ్ కు దూరమయ్యారు. వారి స్థానాల్లో జాకబ్ బెతెల్, గస్ అట్కిన్సన్, జోష్ టంగ్, జామీ ఒవర్టన్ లు జట్టులోకి వచ్చారు. ఇక ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే.

### అంపైర్ ధర్మసేనపై టీమ్‌ఇండియా ఫ్యాన్స్ ఆగ్రహం

ఓవెల్ వేదికగా ఇంగ్లాండ్, భారత్ ఐదో టెస్టు జరుగుతోంది. టాస్ ఓడి టీమ్‌ఇండియా బ్యాటింగ్‌కు దిగగా.. 23 ఓవర్ల వద్ద వర్షం అంతరాయం కలిగించింది. దీంతో మ్యాచ్‌ను కొద్దిసేపు ఆపేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ సమయానికి భారత్ స్కోరు 72/2 గా ఉండగా.. క్రీజులో సాయి సుదర్శన్ (25లి), శుభ్‌మన్ గిల్ (15లి) ఉన్నారు.అయితే ఈ మ్యాచ్‌లో జరిగిన ఓ సంఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో తీవ్రంగా విమర్శలు గుప్పిస్తుంది. ఆన్‌ఫీల్డ్ అంపైర్లలో ఒకరైన కుమార్ ధర్మసేనపై టీమ్‌ఇండియా ఫ్యాన్స్ ఇప్పుడు నెట్టింట దుమ్మెత్తిపోస్తున్నారు. ఇంగ్లాండ్ అడగబోతున్న రివ్యూకి ఆ అంపైర్ ముందే సైగలు చేయడమే దానికి ప్రధాన కారణం.ఇంగ్లాండ్ బౌలర్ జోష్ టంగ్ వేసిన 13వ ఓవర్‌లో రెండో బంతిని సాయి సుదర్శన్ ఆడాడు. ఇన్‌స్వింగ్ యార్కర్‌గా వచ్చిన ఈ బంతిని డిఫెండ్ చేసుకోబోయి టీమ్‌ఇండియా బ్యాటర్ సాయి సుదర్శన్ కింద పడిపోయాడు.



## వరుసగా విఫలమౌతున్న జైస్వాల్

తన తొలి ఆస్ట్రేలియా పర్యటనలో యశస్వి జైస్వాల్ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. అలాంటి పరిస్థితిలో, ఇంగ్లాండ్ పర్యటనలో కూడా యువ భారత ఓపెనర్ నుంచి ఇలాంటి ప్రదర్శన ఆశించారు. దీనికి తోడు, జైస్వాల్ కూడా ఇలాంటి ఆరంభాన్ని పొంది మొదటి ఇన్నింగ్స్‌లో అద్భుతమైన సెంచరీ సాధించాడు. కానీ ఆ తర్వాత, అతని ప్రదర్శన ప్రత్యేకంగా ఏం లేదు. ఇప్పుడు, జైస్వాల్ ఓవల్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో కూడా సింగిల్ డిజిట్‌కే అలసిపోయాడు. ఈ విధంగా, ఈ సిరీస్‌లో ఆరోసారి, అతను 50 కంటే తక్కువ స్కోరుకే ఔటయ్యాడు.

కానీ, అతను 7వ సారి కూడా అదే విధంగా ఔట్ కావడం జట్టు ఆందోళనలను పెంచింది. భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో చివరి మ్యాచ్ జులై 31న ప్రారంభమైంది. ఈ మ్యాచ్ లోనూ టాస్ ఓడిన టీం ఇండియా ముందుగా బ్యాటింగ్ ప్రారంభించింది. కానీ ఈసారి కూడా టీం ఇండియాకు మంచి ఆరంభం లభించలేదు. నాల్గవ ఓవర్ లో జైస్వాల్ ను గస్ అట్కిన్సన్ ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేసి జట్టుకు తొలి షాక్ ఇచ్చాడు. ఈ ఇన్నింగ్స్‌లో జైస్వాల్ మరోసారి టీం ఇండియాకు భారీ ఆరంభం ఇవ్వలేకపోయాడు. ఎందుకంటే, అతను కేవలం 2 పరుగులకే ఔటయ్యాడు.ఈ సిరీస్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో జైస్వాల్ సెంచరీ చేశాడు. తర్వాతి మ్యాచ్‌లో కూడా జైస్వాల్ ఇలాంటి ప్రదర్శన చేస్తాడని ఊహించారు. కానీ, తర్వాతి 8 వరుస ఇన్నింగ్స్‌లలో జైస్వాల్ బ్యాటింగ్‌తో కేవలం 2 అర్ధ సెంచరీలు మాత్రమే చేశాడు. 4 సార్లు సింగిల్ ఫిగర్‌కు అవుట్ అయ్యాడు. వీటిలో, జైస్వాల్ 2 సార్లు తన ఖాతాను కూడా తెరవలేకపోయాడు. మొత్తం మీద, ఈ సిరీస్‌లో అతని స్కోర్లు వరుసగా 101, 4, 87, 28, 13, 0, 58, 0, 2గా ఉన్నాయి.తక్కువ స్కోరు మాత్రమే కాకుండా, ఈ సిరీస్‌లో జైస్వాల్‌ను ఔట్ చేసిన విధానం కూడా ప్రశ్నలను లేవనెత్తింది. వాస్తవానికి, జైస్వాల్ ఈ సిరీస్‌లోని 9 ఇన్నింగ్స్‌లలోనూ వికెట్ సమర్పించు కున్నాడు. వాటిలో 7 ఇన్నింగ్స్‌లలో అతను అదే లోపానికి బలి అయ్యాడు. నిజానికి, కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ అయిన జైస్వాల్, వికెట్ చుట్టూ తిరిగినప్పుడల్లా LBW లేదా స్లిప్‌లో క్యాచ్ అయ్యాడు. దీని అర్థం జైస్వాల్ బలహీనత ఇంగ్లాండ్‌లో బాగా తెలిసింది. అందువల్ల, రాబోయే రోజుల్లో ఈ లోపాన్ని సరిదిద్దడం జైస్వాల్‌కు సవాలుగా ఉంటుంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**